
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 23 , సెప్టెంబర్ 2024 16 పేజీలు



## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రులు



9లో...

# పత్తి రైతు.. దు:ఖం





జిల్లాలో నల్లబారిన పత్తి చేలు

- ఆరంభంలో వర్షం లేక ఆ తరువాత అధిక వర్షంతో ఆగమాగం
- దంచికొట్టిన వానలకు దెబ్బతిన్న తెల్లబంగారం
- పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం
- ఎకరాకు నాలుగు క్వింటాళ్ల పత్తి రాని పరిస్థితి
- పెట్టుబడులు రాని దుస్థితి..ఆందోళనలో పత్తి రైతులు

2లో..


ప్రభాతవార్త - నల్లగొండ:

ఆరుగాలం కష్టించే రైతులు అడగడుగునా కష్టాల పాలవుతున్నారు. ఓ పక్క అతివృష్టి, మరో పక్క అనావృష్టితో అతలాకుతలం అవుతున్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు పత్తి రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. పత్తిపంట పూర్తిగా దెబ్బతిన్నది. చేలల్లో నీరు నిలిచి పూత, కాయలు రాలిపోవడంతో పాటు మొక్కలు మురిగిపోయాయి. కొన్ని చోట్ల పత్తి పంట ఏపుగా ఎదిగినా బెల్లం తెగులు, ఎర్రబొమ్మిడి సోకడంతో పత్తి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

# పని భారంతో.. పరేషాన్

2లో...

- చేసిన పనులకు విడుదల కాని నిధులు
- పనుల పెంపుతో తీవ్రమైన ఒత్తిడి
- పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి
- పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటున్న ఉన్నతాధికారులు



సెలవుపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు

16లో...

# తెలంగాణ ప్రభుత్వంలో.. రైతులకు పెద్దపీట



ఆలేరు ప్రభాతవార్త:


తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని, రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.



# నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎన్నడో..? అదృష్టం దక్కేది ఎవరికో?

- ఆశగా ఎదురు చూస్తున్న నేతలు, కార్యకర్తలు
- పాత నేతలకు పదవులు దక్కేనా
- వలస నేతల చేరికతో కాంగ్రెస్‌లో పదవులకై పోటాపోటీ ...

8లో...



హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎన్నడో అంటూ నేతలు, కార్యకర్తలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నవంబర్ చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నేతల్లో, కార్యకర్తల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఆశలు చిగురిస్తున్నాయి.

# పత్తి రైతు దు:ఖం...!

ప్రభాతవార్త - నల్లగొండ:

**మొదటి పేజి తరువాయి:** జిల్లాలో కురిసిన వానలు పత్తి రైతులను దెబ్బతీశాయి. వానాకాలం సీజన్ ఆరంభంలో వర్షాభావం, ఆ తరువాత ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు అన్న దాతలను తెల్లబోయేలా చేసింది. ఏపుగా ఎదిగి ఊపుమీద ఉన్న పత్తి పంట కురిసిన వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నది. చేలల్లో నీరు నిలిచి పత్తి కాయలు రాలిపోవడమే కాకుండా పత్తి మొక్కలు కూడా నిలువునా మురిగిపోయాయి. ప్రస్తుతం పూత, పత్తి కాయలతో కళకళాలాడ్సిన చేలు జిల్లాలో ఎక్కడా చూసిన నీట మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటను కాపాడుకునేందుకు ఆరంభం నుంచి అష్టకష్టాలు ఆపై పురుగుల భాదంతో తీవ్ర నష్టాలు పాలు చేశాయని రైతులు వాపోతున్నారు. ఈ సారి జిల్లలో పత్తిసాగు గత ఏడాదితో పోలిస్తే తగ్గింది. అయితే సాగు చేసిన రైతులను వానలు నిండా ముంచాయి. నల్లగొండ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండలో 5,40,022, సూర్యాపేటలో 78,098, యాదాద్రి భువనగిరిలో 1,00,649 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. పత్తిసాగు చేసిన రైతుల ఆశలపై అధిక వర్షం నీళ్లు చల్లింది. ఈ సారి మొదటి నుంచి సరిపడా వర్షాలు కురియక విత్తనాలు ఆలస్యంగా విత్తారు. మొక్కలు ఏపుగా పెరిగి పూత, కాయ దశలో కురిసిన వానలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో పత్తి రైతు ఆశతో పత్తి సాగు చేయగా కాలం కలిసి రాకపోవడంతో సగానికి సగం కూడా దిగబడులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పత్తి పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సమర్పించినన నివేదికలు నామమాత్రంగాననే ఉన్నాయి. జిల్లాలో దాదాపు 50వేల ఎకరాలుకు పైగా పత్తి పంటకు నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా. అయితే అధికారులు మాత్రం పది వేలలోపు మాత్రమే నష్టం జరిగిందని చెబుతున్నారు. పత్తి సాగుకు అన్ని రకాలుగా అనుకూలిస్తే ఎకరాకు 12 నుంచి 20క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేది. ఈ సారి ఎకరాక రెండు, మూడు క్వింటాళ్లు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఎకరాకు రూ.35వేల వరకు పెట్టుబడులు పెట్టారు. దిగుబడి రెండు, మూడు క్వింటాళ్లు వస్తే కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

అధిక వర్షాలకు తోడు, తెగులు...

అధిక వర్షానికి తోడు భూముల్లో పోషకాల లోపం మొక్కలను సరిగ్గా నీరు అందక పోతే పత్తి మొక్కలుక ఎర్రబొమ్మిడి సోకుతుంది. ఎర్రనేల భూములను పత్తికి అయితే ఇది వేగంగా వ్యాపిస్తుంది. పంట ఏపుగా ఎదిగినా మొక్కలు ఎర్రబారిపోవడం, పూత, కాయలు రాలిపోవడం దీని లక్షణం. ప్రస్తుతం జిల్లాలో వేల ఎకరాల్లో పత్తి పంటకు ఎర్ర తెగులు సోకింది. ఎన్నడు లేని విధంగా పత్తికి పూత, కాయలు రాలిపోతూ మొక్క చనిపోతుండటంతో రైతులకు దిక్కుతోచక దిగాలు చెందుతున్నారు.

పెట్టుబడులు రాని పరిస్థితి...

పత్తి విత్తనాలు నాటే దశ నుంచి ఈ ఏడాది రైతులకు కష్టాలు మొదలయ్యాయి. మొదట్లో వరణుడు ముఖం చాటేశాడు. వర్షభావంతో విత్తిన విత్తనాలు భూమిలోనే కలిసిపోయాయి. రెండో సారి కొని చోట్ల మళ్లీ విత్తనాలు విత్తారు. ఎరువులు, పురుగుల మందులు, కలుపుతీతలకు భారీగా పెట్టుబడులు పెట్టారు. తీరా పంట చేతికొస్తున్న దశలో భారీ వర్షాలు దెబ్బతీశాయి. నెల రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు నష్టాల పాలు చేశాయి. వర్షంతో దెబ్బతో పాటు, బెల్లం తెగులు సోకడంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఎకరానికి మూడు, నాలుగు క్వింటాళ్ల పత్తి చేతికందే పరిస్థితి లేదని వాపోతున్నారు.

# పని భారంతో పరేషాన్

ప్రభాతవార్త, సూర్యాపేట :

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు విధుల నిర్వహణ కత్తిమీద సాముల తయారైంది. ప్రత్యేక అధికారుల పాలన ప్రవేశపెట్టిన తర్వాత పనిభారము అధికమవడంతో కార్యదర్శులు ఒత్తిడికి గురవుతున్నారు. ఒకవైపు సొంత పైసలు వెచ్చించి గ్రామాల్లో పనులు చేపడుతూ మరోవైపు బిల్లులు రాక అప్పుల పాలు కావలసిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం నుండి నెలల తరబడి నిధులు రాకపోవడంతో ఏమి చేయాలో తోచక సెలవులపై వెళ్తున్నారు. పలు కారణాలతో ఉన్నతాధికారులకు సెలవులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకొని సెలవులపై వెళ్లిన కార్యదర్శులు ఎంతో మంది ఉన్నారు. ఉన్న కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారిపై మరింత భారం పడి వారు కూడా సెలవు పెట్టేందుకు సిద్దమవుతున్నారు. ఫిబ్రవరి 2 నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఏడు మాసాలుగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నెలసరి వేతనం సైతం గ్రామాల అభివృద్ధి పనులకు కొందరు కార్యదర్శులు కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పనులు చేయకపోతే ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ప్రజా ప్రతినిధుల ఒత్తిడిని మరోవైపు ఉన్నతాధికారుల ఆగ్రహానికి తట్టుకోలేక సెలవులు పెట్టుకుంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే గ్రామాల్లో కార్యదర్శులు అంతా సెలవు పై వెళ్తే పరిస్థితి మరోలా ఉంటుంది నిత్యం వివిధ పనులలో తల మునకలైనా కార్యదర్శులు అంతా సెలవు పై వెళ్తే పరిస్థితి మరోలా ఉంటుంది. నిత్యం వివిధ పనులలో తల మొనకలైనా కార్యదర్శులకు పనిభారము తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుంది. ఏడు మాసాలుగా చేసిన పనులకు బిల్లులు రాక ఎదురుచూస్తున్నారు. మండలపరిషత్ అభివృద్ధి అధికారులు పనులకు సంబంధించి బిల్లులు ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ అధికారులకు కూడా పంపారు. నేటికీ ఒక్క బిల్లు కూడా మంజూరు కాకపోవడంతో ఇంకా పెట్టుబడి పెట్టక తప్పేటట్లు లేదని కార్యదర్శులు వాపోతూన్నరు. గ్రామస్థాయిలో ఈ సమస్య వచ్చిన అందుకు బాధ్యత కార్యదర్శి వహించాల్సి ఉంటుంది. మండల జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు సైతం పంచాయతీ కార్యదర్శులను పురమాయించక తప్పదు. ఇంతమంది మధ్య నలుగుతున్న పంచాయతీ కార్యదర్శులు ఏమి తోచని స్థితిలో ఉండిపోతున్నారు. గ్రామాల్లో వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తిస్తున్నాయి. వాటి నివారణలో ప్రత్యేక శ్రద్ధ వహించడంలో కార్యదర్శిలు కీలక పాత్ర పోషిస్తున్నారు. దోమల నివారణ మందుల పిచికారి, నీరు నిల్వ ఉన్న గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడము పారిశుధ్య పనులు చేపట్టడం, వైద్య శిబిరాలు గ్రామాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం తదితర పనులు కార్యదర్శులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మంచినీటి ట్యాంకులకు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించి అందుకు తీసుకుంటున్నారు. ఈ విధంగా మరెన్నో పనులు చేపట్టడంలో గ్రామాల్లో వారు ప్రధాన భూమిక వహిస్తున్న సంగతి తెలిసిందే ఈ క్రమంలో ఒత్తిడిని తట్టుకోలేక పోటీ పరీక్షలకు సిద్దమవుతున్నామంటూ అధికారులకు సెలవుల నిమిత్తము దరఖాస్తులు చేసుకుని సెలవు పై ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది కార్యదర్శులు వెళ్లారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ప్రస్తుతము 90 మంది సెలవు పై వెళ్లినట్టు సమాచారం. నల్లగొండ జిల్లాలో 844గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటికీ 170 మంది కార్యదర్శులు సెలవు పై వెళ్లినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఆ జిల్లాలో కూడా పలువురు కార్యదర్శులు సెలవుపై వెళ్లారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సామూహికంగా సెలవు పై వెళ్లే పనిలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఇప్పటికీ మరి కొంత మంది సెలవు కోసం దరఖాస్తులు పెట్టుకోగా అధికారులు అనుమతి ఇవ్వనట్లు తెలుస్తుంది. అంతా సెలవులపై వెళ్లితే గ్రామాల్లో పనులు కొనసాగడం కష్టమని ఉద్దేశంతో సెలవులు మంజూరు చేయడం లేదు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకే గ్రామాలకు చేరుకుంటున్న కార్యదర్శులు ఇళ్లకు చేరేసరికి రాత్రి అవుతుంది ఉదయాన్నే గ్రామాల్లో ఉండి రోజువారి శానిటేషన్ రిపోర్టు ఉన్నత అధికారులకు పంపాల్సి ఉంటుంది. మురుగు కాలువలు శుభ్రం చేయడం మొదలుకొని ఇళ్లపన్నులు వసూళ్లు, వీధిదీపాల ఏర్పాటు, వైకుంఠధామాలు, ప్రకృతి వనాల నిర్వహణ, డంపింగ్ యార్డ్ పర్యవేక్షణ, నర్సరీలో మొక్కల పెంపకం ఉపాధి పథక పనులు గ్రామీణ నీటి సరఫరా ఓటర్ల జాబితా, పారిశుధ్య పనులు ప్రగతి తదితరాంశాలకు సంబంధించి వివరాలను ప్రత్యేక యాప్‌లో పోస్ట్ చేయాల్సి ఉంటుంది. ఆయా ప్రదేశాల్లో ఫోటోలు దిగి యాప్‌లో పంపాల్సిన బాధ్యత కార్యదర్శులది. ఎన్ని రకాల పనులు కార్యదర్శులపై ఉన్నాయో అర్థమవుతుందది. పనుల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. గ్రామాల్లో నూతన ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతుంది. బిఎల్ఓలతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టి కార్యక్రమ విజయవంతానికి తోడ్పడుతున్నారు. గ్రామాల్లో పనులు చేపట్టేందుకు మాత్రం ఇప్పటికి కార్యదర్శులు మాత్రం చేతికిమించి ఖర్చు చేస్తున్నారు. ఒక కార్యదర్శి లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడంతో కొందరు మానేస్తున్నారు. కొత్తవారు ముందుకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుద్య పనులు నిలిచిపోతున్నాయి. ప్రజల నుండి కార్యదర్శులకు ఒత్తిడి వస్తుంది ఇది కూడా కార్యదర్శులకు సమస్యగా మారడంతో సెలవుపై వెళ్లక తప్పడం లేదు. కుటుంబ పోషణకి వేతనాలు సరిపోక ఇబ్బందులు పడుతుంటే గ్రామాల్లో అభివృద్ధి పనలకు ఎలా వెచ్చించాలి అని కార్యదర్శులు మదన పడుతున్నారు. పారిశుధ్య కార్మికులకు నెలకు రూ. 8,500 గ్రామ పంచాయితీల పాలక వర్గాలు చెల్లిస్తారు. సదరు వేతనాలు నేలల తరబడి చెల్లించకపోవడంతో పారిశుధ్య కార్మికులు కూడా పనులు చేసేందుకు ఆసిక్తి చూపటం లేదు. గ్రామ పంచాయతీలో నిధులు లేక వచ్చే ఆదాయం రాక వేతనాలు పెండింగ్ పడుతున్నాయి. ఇది కూడా కార్యదర్శులకు సవాలుగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు కూడా తక్కువగా ఉన్నారు. జనాభాకు అనుగుణంగా కార్మికులు లేకపోవడంతో ఉన్న వారిపై నే పని ఒత్తిడి పడుతుంది. గ్రామాల్లో కార్మికుల సంఖ్య పెంచి నెలవారీగా వేతనాలు చెల్లిస్తే పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయవచ్చు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లు, జిల్లాపంచాయితీ అధికారులు కార్యదర్శులపై చర్యలు తీసుకుంటున్న సందర్భాలు కూడా ఉన్నాయి. నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే సస్పెన్షన్ కూడా చేస్తున్నారు. దీంతో ఆందోళనకు గురవుతున్న కార్యదర్శులు ముందు జాగ్రత్తగా సెలవులపై వెళ్తున్నారు. ఏది ఏమైనా గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహిస్తే కార్యదర్శులు ఇబ్బందులు తొలగనున్నాయి.

# నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎన్నడో.... అదృష్టం దక్కేది ఎవరికో..?

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి:** రాష్ట్రంలో 10 సంవత్సరాలపాటు కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉండటంతో నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు ఎన్నో ఆటుపోట్లకు గురై ఇతర పార్టీ నేతల దౌర్జన్యాలు, దాడులు, పోలీస్ కేసులతో ఇబ్బందులు పడ్డారు. నాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అనేక మంది ఆ పార్టీ నేతలు నామినేటెడ్ పోస్టులు పొంది గ్రామాల్లో, పట్టణాల్లో, నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయాలు చేస్తుంటే నిరాశ నిస్పృహలతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాలం వెళ్లదీసిన పరిస్థితి ఉండేది. కానీ రాష్ట్రంలో ఒక ద్సారిగా ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చి 2023 చివరిలో జరిగిన ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా అధికారంలోకి రావడంతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నేతలలో జోష్‌ను నింపింది. దీంతో పార్టీ అధికారంలోకి రావడంతోపాటు తమ అభిమాన నాయకుడు హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడంతోపాటు రాష్ట్రంలో కీలక నేతగా ఉన్న ఉత్తమ్‌కు అధిష్టానం పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ క్యాబినెట్ మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగింది. దీంతో నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో నామినేటెడ్ పదవులు లభిస్తాయనే ఆశలు ఒక్కసారిగా చిగురించాయి. 10 సంవత్సరాల పాటు అధికారం కోల్పోయి నాటి అధికార పార్టీ బిఆర్ఎస్‌కు దీటుగా అక్కడక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులుగా ఉన్నా నిధులు లేక అధికారం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం తమ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండటమే కాకుండా అభిమాన నాయకుడు రాష్ట్రంలోనే కీలకమైన క్యాబినెట్ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉండటం వల్ల జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి నామినేటెడ్ పదవులు తమకు దక్కుతాయని పలువురు పార్టీ నియోజకవర్గ సీనియర్ నేతలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రస్తుత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గృహ నిర్మాణశాఖ మంత్రిగా 610 అమలు కమిటి చైర్మన్‌గా ఉన్న సమయంలో హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతానికి చెందిన పలువురు నేతలు జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా, ఎడమ కాలువ కమిటి చైర్మన్‌గా, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటి చైర్మన్‌తోపాటు జిల్లా టెలికాం, ప్రణాళిక బోర్డు, వక్ఫ్ బోర్డు మెంబర్, వంటి పదవులు ఈ ప్రాంతాలకు దక్కాయి. అయితే ఈసారి పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య భారీగా ఉంది. వారిలో కొంత మందికి స్థానికంగా ఉన్న నామినేటెడ్ పదవులతోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి వంటి పదవులే కాకుండా కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీల్లో కోఆప్షన్ పదవులు ఇచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ శాసనసభ్యుడిగా, మంత్రిగా కొనసాగుతున్నందున హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నాయకులకు ఎక్కువ నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

పాత సీనియర్ నేతలకు పదవులు దక్కేనా ...?

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో దశాబ్దాల కాలంగా పార్టీనే నమ్ముకొని ఒడిదుడుకులు ఎదుర్కొన్న సీనియర్ నేతలకు ఈసారైనా రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన నామినేటెడ్ పదవులు దక్కుతాయని నియోజకవర్గంలోని పలువురు నాయకులు ఆశగా ఎదురు చూస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతోపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన సీనియర్ నాయకులు ఈసారి నామినేటెడ్ పదవుల్లో తమకు అవకాశంఇవ్వాలని కోరుతున్నారు. ఎన్నోసార్లు పార్టీ కోసం గ్రామాల్లో, పట్టణాల్లో జరిగిన కార్యక్రమాలలో పాల్గొనడమే గాకుండా ఆర్థికంగా కొంత మొత్తాన్ని ఖర్చు చేసి ఇబ ందుల్లో ఉన్న నాయకులకు ఈసారి మంత్రి ఉత్తమ్ అవకాశం ఇస్తారని నేతలంతా ఎదురు చూస్తున్నారు.

వలస నేతల చేరికతో కాంగ్రెస్‌లో పదవులకై పోటాపోటీ ...

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులు ఆశించే నేతల సంఖ్య ఎక్కువగానే ఉంది. ఒకపక్క పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పని చేస్తున్నపార్టీలోని పాత కాపులు ఇటీవల ఇతర పార్టీల నుంచి ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి చేరిన నేతలకు మధ్య నామినేటెడ్ పదవుల పోటీ పోటా పోటీగా ఉంది. మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా ఈసారి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులను ఎలాగైనా సాధించాలని నేతలు జోరుగా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఇందులో పాత, కొత్త నేతల మధ్య పదవుల విషయంలో కోల్డ్ వార్ మొదలైనట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో సీట్లు, ఓట్లు పొంది పదవులు చేపట్టిన కొంత మంది నేతలు ఆ తర్వాత పార్టీని వీడి అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో చేరి పదవులు అనుభవించి ఇటీవల కాలంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో కొంత మంది ఎన్నికల అనంతరం మరి కొంత మంది నియోజకవర్గంలో జోరుగా పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీలో పదువులు ఆశిస్తున్న నేతల సంఖ్య ఊహకందని విధంగా పెరిగింది.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 22:*



అనుముల మండలం ముక్కామాల గ్రామానికి చెందిన గోనే శ్రీపతిరావు గుండెపోటుతో మృతి చెందడంతో పార్థివ దేహానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనే శ్రీనివాస్‌రావు, తాజా మాజీ సర్పంచ్ ముఖ్య సలహాదారులు గోనే నరేందం రావు, కిలారి కృష్ణయ్య, కిలారి జానయ్య, కిలారి వెంకటేశ్వర్లు, గోన స్వామిరావు, గోన వెంగల్‌రావు, సీఐ గోన సురేష్, గోన ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 22:*

అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి చింతరెడ్డి వెంకట్‌రెడ్డి దశదిన కర్మకు అనుముల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను దేశానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి

*చిట్యాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*



విద్యార్థులను దేశానికి ఉపయోగపడేలా తిర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంత ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి వ్యక్తి అయినా ఉపాధ్యాయుడు నేర్పించిన విద్యతోనే అది సాధించగలుగుతాడని అన్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు ముక్కాముల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటుగా ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ దినోత్సవం రోజు గుర్తింపునివ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు ఎండి జమీరొద్దిన్, వలిగొండ శంకర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు మెమెంటోలు శాలువాలతో సత్కరించారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం జిట్టా : చింతల లక్ష్మీనారాయణ

*బీబీనగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ కెరటం జిట్టా బాలక్రిష్ణా రెడ్డి అని బిఆర్ఎస్ మండల నాయకులు చింతల లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ఆదివారం జిట్టా అభిమానులు శ్రేయోభిలాషులు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం జిట్టా బాలక్రిష్ణారెడ్డి తన సర్వస్వాన్ని దారబోశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచమల్ల శ్రీనివాసులు, జాన మల్లేశం, కడెం సాయిలు, సోమారం శంకర్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, పాశం శంకర్‌రెడ్డి, మద్దూరి జంగయ్య, చిరంజీవి తదితరులున్నారు.



## సాగర్‌లో పర్యాటకుల సందడి

*నాగార్జునసాగర్ 22 ప్రభాతవార్త*



ఆదివారం నాడు నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో నాగార్జునసాగర్‌కు అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చారు. ఈ సందర్భంగా సాగర్‌లోని పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, విజయ విహార్, లాంచ్ స్టేషన్, నాగార్జునసాగర్ డ్యాం దిగువ భాగాన అధిక సంఖ్యలో పర్యాటకులు సందడి చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన బౌద్ధ మతస్తులు బౌద్ధ గురువుల ఆధ్వర్యంలో సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ, బుద్ధవనం సందర్శించారు.



## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన చిత్తాలూరి సైదులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన గుడపూరి రోశయ్య ఇటీవల కరెంట్‌షాక్ గురై మరణించగా వారి కటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.

## ఠాగూర్ విద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చిట్యాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*



చిట్యాల పట్టణంలోని ఠాగూర్ విద్యాలయం 1998-99 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను సామ లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితులతో కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులు జమీరొద్దిన్, అలెగ్జాండర్‌రెడ్డి, ఆంజనేయులు, జానకిరాంరెడ్డిలకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నల్ల నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేష్‌రెడ్డి, చక్రపాణి, అశోక్, అరవింద్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, సుఖేందర్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

## బుచ్చమ్మకు నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అత్తమ్మ పోలగోని బుచ్చమ్మ దశదిన కర్మ సందర్భంగా మండలంలోని దాసరిగూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. చెర్వుగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతగాని కృష్ణ, వారాల రమేష్, రేగట్టె నర్సింహ్మారెడ్డి, శశిధర్ రెడ్డి, మధురెడ్డి, రమేష్, గోపాల్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



ప్రభుత్వాలు మారినా రోడ్లు మాత్రం పూర్తి కావట్లేదని, నార్కట్‌పల్లి నుండి మాండ్రకు వెళ్ళే రోడ్డు, మాండ్ర నుండి కక్కిరేణికి వెళ్ళే రోడ్డును బిటి రోడ్డుగా వెంటనే నిధులు కేటాయించి నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని , ఆయా గ్రామాలకు వెళ్ళే ప్రజలు రోడ్డుల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. ఆదివారం మండలంలోని మాండ్ర గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ శాఖ నాలుగో మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. వనిపాకల నుండి పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువను సర్వే చేసి మాండ్ర చెరువులోకి కలిపి ఆయా గ్రామాల రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే ఆయా పనులను చేపట్టక పోతే ప్రజలను చైతన్య పరిచి పెద్ద ఎత్తున ఆందోళణలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వమాసభ అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా పంగ భిక్షంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటి సభ్యులు చింతపల్లి మయ్యన్న, బ్రహ్మాచారి, కల్లెపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఉండడం అభినందనీయం

**కోదాడ ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన వర్షాలకు తెలంగాణలోని పలు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పలు కుటుంబాలు నిరాశ్రయులుగా మారాయి. ఈ నేపథ్యంలో స్వేరోస్ నష్టపోయిన వరద బాధితులకు తోడుగా ఉండి సహాయం చేయడం అభినందనీయమని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడి తొగర్రాయి గ్రామాలలోని వరద బాధిత కుటుంబాలకు స్వేరో ఆధ్వర్యంలో అందజేసిన బియ్యం, నిత్య వసరాలను ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదలతో ఎంతో నష్టపోయిన బాధితులకు స్వేరోస్ తమ సొంత ఖర్చులతో అండగా నిలవడం ఎంతో అభినందనీయమని, తల్లిదండ్రులు తమ కన్నవారికి తోబుట్టువులు రక్తం పంచుకున్న వారికి కూడా ఏమి ఇవ్వని ఇలాంటి సమయంలో స్వేరోస్ సమాజంలో బాధపడుతున్న వారిపట్ల దాతృత్వ గుణాన్ని కలిగి సహకరించడం స్వేరోస్ లక్షణాలలో ముఖ్యమని అన్నారు. అనంతరం స్వేరోస్ నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ.. రెండు గ్రామాలలో దాదాపు 250 కుటుంబాలకు 10 కేజీల బియ్యం, పప్పు, నూనె, గోధుమ పిండి, పంచదార, ఉప్పు, పసుపు, కారం తదితర 10 సరుకులను, ఇండ్లలో నీరు చేరి తీవ్రంగా



నష్టపోయిన వారికి పరుపులను, మొత్తంగా రెండు గ్రామాలలో దాదాపు 7 లక్షలు విలువచేసే వస్తువులను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. తొగర్రాయి గ్రామంలో అవ్వ తారాబాయికి భీమ్ హౌస్ కట్టిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీరియస్ నెట్వర్క్ వైస్ చైర్మన్ బాల ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరన్న, చెరుకుపల్లి కిరణ్, మచ్చా నరసయ్య, ఎలమర్తి శౌరి, కొండా భీమయ్య గౌడ్, బెజవాడ శ్రావణన, మాతంగి ఏసుబాబు, మైలారం జగన్, వీరస్వామి, నాగార్జున, లక్ష్మణ్, సునీత, కనకతార, పద్మ, ధనమ్మ, అంబేద్కర్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.




## మేజర్ కాలువలకు నీరు విడుదల

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ సమీపాన సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడి నీటి సరఫరా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో 20 రోజులుగా వరి పైర్లకు నీరందక ఎండిపోతున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అధికారులు మండలంలోని మేజర్ కాలువలకు నీరు విడుదల చేయడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 13 బి కొమరబండ మేజర్, 14 ఏ కొత్తగూడెం మేజర్, 14 బి పాలారం మేజర్ కాలువలకు నీరు విడుదల చేయడంతో వరి పైర్ల ఎండకుండా ఉపయోగపడ్డాయి. లేనిపక్షంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సి వచ్చేంది. ఈ మేజర్ల కింద వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. 15 రోజులుగా నీటి సరఫరా లేక వరి పైర్లు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గండ్లు పడిన చోట పనులకు ఇబ్బందులు కలగకుండా మధ్యలో అడ్డుకట్ట వేసి నీటి సరఫరా పునరుద్ధరించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నడిగూడెం, అనంతగిరి మండలాల్లోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు మేజర్ కాలల ద్వారా రెండు మండలాలలోని వందలాది ఎకరాలకు నీరు సరఫరా జరుగుతుంది చివరి భూములకు కూడా నీరందేలా చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రమాదకరంగా మారిన గుంట

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



నడిగూడెం నుండి చాకిరాల గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో రహదారిపై ఏర్పడ్డ పెద్ద గుంత ప్రమాదకరంగా తయారయింది. రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారిపై గుంట పడటంతో ప్రయాణం ఆందోళనగా మారింది. నిత్యం అధికారులు కూడా ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. పట్టినట్లుగా వ్యవహరిస్తుండడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. రోజుల తరబడి గుంట అలాగే ఉంటుంది. ఏ మాత్రం అప్రమత్తంగా వాహనాలను నడిపిన పక్కనున్న పొలాల్లోకి పల్టీ కొట్టటం ఖాయం. గుర్తు తెలియని వారు ఇప్పటికే గుంట సమీపంలో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలు చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి గుంట మరమ్మతులు జరిపించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కేజీబీవీలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కోదాడ ప్రభాతవార్త:**

నడిగూడెం, మునగాల మండల కేంద్రాల్లో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సహాయ వంట మనుషులు, స్వీపర్ పోస్టులకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునగాలలో సహాయ వంట మనిషి స్వీపర్/స్కావెంజర్ పోస్టు, నడిగూడెంలో సహాయ వంట మనిషి పోస్టుకు ఈనెల 23 నుండి 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు 18 నుండి 45 సంవత్సరాలలోపు కనీసం ఏడవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తులను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని తెలిపారు.

## రేషన్ డీలర్ల బహిరంగ సభ విజయవంతం చేయాలి


**మునగాల ప్రభాతవార్త:**



రేషన్ డీలర్ల బహిరంగ సభ విజయవంతం చేయాలని రేషన్ డీలర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 24న పటాన్ చెరువు నిర్వహించే సభకు డీలర్లు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డీలర్ల న్యాయమైన కోరికలు తీర్చేందుకు కృషి చేయాలని తలపెట్టిన సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

## ఎస్ఐ నుంచి ఎస్పీ దాకా

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**



గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలోకి ఆదివారం నాడు ఐపీఎస్ పదోన్నతి పొందిన భూక్య రాంరెడ్డి నాయక్ దంపతులు విచ్చేస్తున్న శుభ సందర్భంగా గోవిందరావుపేట మండల మెడికల్ ఆఫీసర్ చంద్రకాంత్ – నందిత దంపతులు వారి కూతురు – అల్లుడు, రాంరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి మనవరాలుతో పుష్పగుచ్ఛం అందజేయించారు. అదేవిధంగా హెల్త్ అసిస్టెంట్ భూక్య జంపయ్య, సునీల్, ప్రవీణ్, లఘుపతిలు గజమాల శాలువాలతో రాంరెడ్డి దంపతు లను, చంద్రకాంత్ దంపతులను ఘనంగా సత్కరించారు. 1989లో ఎస్ఐగా తన ఉద్యోగ ప్రస్తావనం ప్రారంభించిన భూక్య రాంరెడ్డి నాయక్ అంచలంచెలుగా ఎదిగి నేడు ఐపీఎస్ హోదాకు చేరుకున్నారు. పోలీస్ శాఖలో అసాధరణ ప్రతిభ కనపరిచినందుకు గతంలో పోలీస్ సేవ పథకం, పోలీస్ ఉత్తమ సేవ పథకం, ప్రధానమంత్రి ప్రాణ రక్షణ అవార్డు, పోలీస్ మహోన్నత సేవా పథకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కర్ణాకర్ రెడ్డి, కంచర్ల కృష్ణ ప్రసాద్, కొండి రమేష్, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబోయిన వెంకన్న, సునీల్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**కోదాడ ప్రభాతవార్త:**



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామ వరద బాధితులకు నిత్యవసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పేదల కష్టాల్లో కాంగ్రెస్ వెన్నంటే ఉంటుందని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వరద బాధితులకు ప్రభుత్వ సహాయాన్ని అందించి, ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు సీతారం రెడ్డి, చారి శరభయ్య, అనంతరామయ్య, పూర్ణచంద్రరావు, శెట్టి నాంచారయ్య, శ్రీనివాసరావు, చాప తిరపయ్య, చేతుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్‌కు చేరిన సాగర్ నీరు

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



మండలంలోని ఎల్ 35కు సాగర్ ఎడమ కాలువ నీరు చేరడంతో లిఫ్ట్ కింద సాగుచేసిన వరి పైర్లకు నీరు అందుతుంది. ఆదివారం లిఫ్ట్‌కు నీరు చేరడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నడిగూడెం మాజీ సింగిల్ విండో చైర్మన్, ప్రస్తుత డైరెక్టర్ పుట్టా రమేష్ లిఫ్ట్‌కు నీరు చేరడంతో పరిస్థితిని సమీక్షించారు. అధికారులతో మాట్లాడారు. లిఫ్ట్ సమీపంలో అడ్డుకట్ట వేసి ఎల్ 35 ఎత్తిపోతల పథకానికి నీరు చేరేలా చర్యలు తీసుకున్నారు. ఎల్ 35 జిల్లాలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం, ఆయకట్టు కూడా ఎక్కువ సంఖ్యలో ఉంది. మండలంలోని నారాయణపురం, సిరిపురం, వల్లపురం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలకు చెందిన రైతులకు ఎల్ 35 పథకము ఎంతగానో ఉపయోగపడుతుంది. వందల ఎకరాల్లో ఆయా గ్రామాల రైతులు ఈ లిఫ్ట్ కింద వరి సాగు చేశారు. కొందరు రైతులు మెట్ట పంటలు కూడా వేశారు. సాగర్ నీరు రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా రైతులు ఇబ్బందులు పడకుండా ఎక్కడికి అక్కడ సాగర్ నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## ముమ్మరంగా గండ్లు పూడ్చివేత పనులు

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

మండలంలోని కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు పడ్డ గండ్లను పూడ్చివేసి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 15 న పనులను ప్రారంభించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పనులను ప్రారంభించి పర్యవేక్షించారు. వారం రోజులుగా పగలు, రాత్రి వేళల్లో పనులు కొనసాగుతున్నాయి. ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి పనులు చేస్తున్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సీఈ రమేష్ బాబు శనివారం పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పనులు మరింత వేగవంతం చేసేలా చర్యలు తీసుకున్నారు. గండ్డు పడ్డచోట కట్టను ఎత్తుగా పోసి చదును చేశారు. 128.24 కిలోమీటర్ వద్ద క్రాస్ బండ్ నిర్మాణం చేపట్టారు. కాలువలో 15 అడుగులు ఎత్తు వరకు అడ్డుకట్టను ఏర్పాటు చేశారు. పనులను వేగవంతం చేశారు. పనులను సీఈతోపాటు ఎస్ఈ, ఈఈ, డీఈలు కూడా పర్యవేక్షించారు. మంత్రి ఉత్తమ్ ఆదేశాలతో అధికారులు పనులు వేగం పెంచారు. రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి చేసి పూర్తిస్థాయి నీటి పునరుద్ధరణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# రైతులకు రైతు భరోసా వెంటనే అమలు చేయాలి

*నకిరేకల్ 22 ప్రభాతవార్త*

మండలంలోని ఓగోడు గ్రామంలో సిపిఐఎం శాఖ మహాసభ సమావేశం కామ్రేడ్ చిటపాక విజేందర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయాలని, రైతులకు రెండు లక్షల రూపాయలు మహిళలకు నెలకు 2500 మరియు పెన్షన్ 4000 ఇస్తానని ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి ప్రభుత్వం మరిచిపోయిందని అన్నారు. పేదలందరికి ప్రభుత్వం సొంత ఇల్లు స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలి మరియు ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానాలు చేసింది. ఆ ఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య, శాఖ కార్యదర్శి అక్కనపల్లి సైదులు, శాఖ సభ్యులు పల్లెబోయిన రాములమ్మ, అక్కెనపల్లి ఉపేందర్, లక్ష్మి, భూసాని తిరుపతయ్య, రామనర్సయ్య, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ నీళ్లు ప్రతి ఇంటికి అందించాలి

*చిట్యాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బోర్‌వాటర్, కృష్ణ నీరు కలిపి ప్రజలకు తాగునీరుగా అందిచడం వలన వెంకటాపురం ప్రజలు రక్షిత మిషన్ భగీరథ నీళ్లను నోచుకోవట్లేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారుర. వెంకటాపురంలో సిపిఎం గ్రామశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేకంగా మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం చేసి సంవత్సరాలు గడుస్తున్నా దాని నుండి త్రాగునీరు అందించకపోవడం వల్ల లక్షల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని వెంటనే అధికారులు ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా మిషన్‌భగీరథ నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, మండల కమిటి సభ్యుడు మాదరబోయిన వెంకన్న, చిరబోయిన గట్టయ్య, అవిశెట్టి కిరణ్, అవిశెట్టి మహేష్, పెరమాల విజయ్, పెరుమాళ్ళ వెంకన్న, పద్మ, సత్తమ్మ, రాములమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రులు ఈ సందర్భంగా రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్,



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో భాస్కర రావు వారికి దర్శనం ఏర్పాటు చేశారు. ముందుగా స్వామివారి అఖండ దీపం దర్శించుకుని దీపారాధన



నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. మొదటగా స్వామి వారి ధ్వజ స్థంభమును దర్శించుకుని, అంతరాలయములో అర్చనాధి పూజా కార్యక్రమములు నిర్వహించారు. దర్శనానంతరము ఆలయ అర్చకులు వేదమంత్రములతో వేదాశీర్వచనము చేశారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కరరావు స్వామివారి ఫోటో, ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, డిసిపి రాజేశ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల సంఘాలు సామాజిక సేవా దృక్పధంతో పనిచేయాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



కుల సంఘాలు తమ సామాజిక ఎదుగుదలతో పాటు సమాజ సేవలో పాల్పంచుకునేలా సామాజిక దృక్పధంతో పనిచేయాలమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. అదివారం పట్టణంలోని షాబునగర్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన పనుల పునరుద్దరణకు రూ.10లక్షల ప్రత్యేక నిధులను కేటాయించిన అనంతరం జరగనున్న గౌడ సంఘ భవన పునర్నిర్మాణకార్యక్రమం పనులను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుల సంఘ భవనాలు తమకుల సమావేశాలకేకాకుండా పేద కుటుంబాల సామాజిక అవసరాలకు ఉపయె ాగపడేలా చూడాలన్నారు. గౌడ కులస్తులందరూ సంఘటితంగా, సమిష్టిగాఐక్యమత్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్‌గౌడ్, రామకృష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బసవయ్యగౌడ్, నాయకులు శ్రీరాములు, కొండా జోష్‌గౌడ్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పెద్ది సైదులు, పోలగాని వెంకటేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, చౌగాని వెంకన్న, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

*త్రిపురారం,22,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

దేశ సమగ్రతకు విఘాతం కలిగించే కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగమే జమిలి ఎన్నికలను అవి పూర్తిగా ఫెడరల్ విరుద్దమని జిల్లా సిపిఎం కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి అఆన్నారు.ఆదివారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ 18వ మహాసభలు చందనబోయిన సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానంతోపాటు సహజ వనరులను స్వదేశీ విదేశి పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తుందని అన్నారు. మతోన్మాదా విద్వేషాలతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శిరవ్గ సభ్యులు సిహెచ్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలంటూ వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫలం అయ్యిందన్నారు. ప్రజా సమస్యల పోరాటం కోసం



ప్రజలను సమీకరించి ప్రజా ఉధ్యమాలు చేపడతామని స్థానిక రెడ్డి స్లాబ్ వెదజల్లుతున్న కాలుష్యాన్ని నియంత్రించి స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల మాజి ఎంపిటిసి చంద్రమౌళి,లక్ష్మయ్య,సైదులు ,రామకృష్ణ,మల్లయ్య,భిక్షం,వెంకట్‌రాములు, అంజయ్య ,వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీలో నలుగురు గౌడ కులస్తులకు చోటు

**-ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెప్పిన గౌడ సంఘం**

*రాజాపేట ప్రభాతవార్త:*

ఆలేరు మార్కెట్ కమిటీలో నలుగురు గౌడ కులానికి చెందిన వారిని ఎంపిక చేయడం పట్ల రాజాపేట మండల గౌడ కులానికి చెందిన పలువురు సంఘ నాయకులు, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆదివారం ఆలేరులో మంత్రుల సమక్షంలో ప్రమాణస్వీకారం సందర్భంగా గౌడ కులానికి చెందిన డైరెక్టర్లు వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, పాండు గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్‌లను నియమించాలని వివరించారు. ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి గౌడ సంఘం నుంచి ధన్యవాదాలు తెలిపినవారిలో బుడిగె పెంటయ్య గౌడ్, నమిల మహేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అందరికి విద్యా, వైద్యం, అందాలంటే ఎర్రజెండా రాజ్యంతోనే సాధ్యం

బీబీనగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా ప్రజలందరికీ విద్యా, వైద్యం అందాలన్నా, ఉపాది దొరకాలన్నా, ఉన్నోడు, లేనోడు అన్న భేదాలు పోయి సమానత్వం రావాలన్నా ఎర్రజెండా రాజ్యంతోనే సాధ్యమౌతుందని, అందుకు ప్రజలందరూ ఎర్రజెండాను ఆదరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం బీబీనగర్ పట్టణ 7వ మహాసభ టంటం వెంకటేష్ నగర్‌లో ఒవల్దాస్ హరిక్రిష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎర్రజెండా పోరాటాలతోనే దేశంలోని కార్మికుల హక్కులు చట్టాలు సాధించబడ్డాయన్నారు. వ్యవసాయ కూలీల పోరాటాలతోనే కూలీలకు కూలీ రేట్లు సాధించబడ్డాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాల ఫలితంగానే దున్నేవాడికే భూమి నినాదం పుట్టి వేలాది ఎకరాల భూములు పంచబడ్డాయన్నారు. నాడు స్వాతంత్ర్యం కోసం కూడా ముందు పిఠాన ప్రజలను కదిలించి బ్రిటీష్ వాడిని తరిమికొట్టే చైతన్యం రగిలించింది ఎర్ర జెండా అన్నారు. అక్టోబర్ 15న బీబీనగర్ మండల కేంద్రంలో మండల మహాసభను నిర్వహించడం జరుగుతుందని, మహాసభను జయప్రదం చేయాలని కోరారు. మహాసభ ప్రారంభానికి ముందు కమ్యూనిస్టు మేధావి



సీతారాం ఏచూరి, బుద్ధ దేవ్ భట్టాచార్య, టంటం వెంకటేశం, రామచంద్రం, శ్రీనివాస్‌లకు సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, ఓవల్దాస్ సతీస్‌కుమార్, బండారు శ్రీరాములు, దండెబోయిన శ్రీశైలం, చెంచల సురేందర్, మంద కిరణ్‌కుమార్, పాశం బాలయ్య, ఓవల్దాస్ శ్రావన్‌కుమార్, కొండల్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాలది ఓటు బ్యాంకు రాజకీయాలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందే తప్పా ఎలాంటి అభివృద్ధి చేయలేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని తాళ్లసింగారం గ్రామంలోని బూత్ కమిటీ 29లో కమిటీ అధ్యక్షులు మట్టపల్లి యాదగిరి, సభ్యత్వ సహ ప్రముఖ్ నల్ల శివప్రసాద్‌ల ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో శనివారం నాటికి 4.20 కోట్ల సభ్యత్వ నమోదును బిజెపి నమోదు చేసుకుందన్నారు. పూర్తి స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించడంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. 2014లో మోడీ ప్రధాని అయిన తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా ముందుకు సాగుతూ 11వ స్థానంలో ఉన్న దేశం నేడు ఐదో స్థానంలోకి వచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రగతి సాధించి అగ్రస్థానంలోకి రావడం ఖాయమన్నారు. ప్రధాని ప్రతి పేదవాడు ఆర్థిక ప్రగతి సాదించానల్న లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని, ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేశం, బిజెపి జిల్లా



ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, బత్తుల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, నల్ల అంజయ్య, దిండు భాస్కర్, కడారి ఐలయ్య, ఉప్పు ఆంజనేయులు, ఊదరి రంగయ్య, బత్తుల జనార్ధన్, కడవేరు పాండు, గుండెబోయిన లింగస్వామి, నల్ల లింగస్వామి, గుండెబోయిన లింగస్వామి, నల్ల బాలయ్య, సన్నీ, సత్తయ్య తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

బీబీనగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 సం.రానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన నాటి ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, వసుందర, సత్తిరెడ్డి, శ్రీనివాస్‌లకు జ్ఞాపికలను అందజేసిన షాలువాలతో ఘనంగా సత్కరించారు. గురువులతో పాటు నాటి చిన్ననాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరువేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి బాలరాజుగౌడ్, చెరుకు భాస్కర్‌గౌడ్, శివశంకర్, సంజీవరెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, శ్రీశైలం, బాలరాజు, జెల్లి రాజు, వెంకటేశం, శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పట్టణ గౌడసంఘం తీర్మాణించింది. ఆదివారం పట్టణ గౌడ సంఘం అద్యక్షులు చింతకింది అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కంఠ మహేశ్వర స్వామి కల్యాణం, బోనాల వేడుకలను నవంబర్ 14, 15, 16 తేదీల్లో నిర్వహించాలని సమావేశం తీర్మాణించింది. ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పట్టణ గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షులు చెవ్వగోని వెంకటేశంగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, సమాయ కార్యదర్శులు మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, తోర్పునూరి బాబుగౌడ్, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, కోశాధికారి ఉష్కాగుల రమేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శి తోర్పునూరి మల్లేశంగౌడ్, బొగిగె బాలక్రిష్ణగౌడ్, తోర్పునూరి శ్రీనుగౌడ్, వర్కాల రవిగౌడ్, పాలకుర్ల స్వామి, ఒరగంటి మహేందర్‌గౌడ్, తోర్పునూరి పెద్ద మల్లేశం, మారుపాకల సైదులు, కాసుల వెంకటేశం, రాజపేట అశోక్, ఉష్కాగుల శ్రీశైలంగౌడ్, బొంగు రమేష్, ఊడుగు ఇస్తారి, ముప్పిడి కృష్ణయ్య, వర్కాల పాండు, తోర్పునూరి చంద్రయ్య తదితరులున్నారు.



## మరోసారి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లగారి శ్రీనివాస్‌గుప్తా

బీబీనగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా 2024-26 రెండు సం.రాల కాలం కోసం సురేంద్రపురిలోని వాసవి సత్రంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు అగిర్ వెంకటేష్ హైద్రాబాద్, జిల్లా అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్యులు ఐక్యంగా జిల్లా అధ్యక్షునిగా బీబీనగర్‌కు చెందిన మల్లగారి శ్రీనివాస్‌గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఎన్నికల పర్యవేక్షులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా మరోసారి అధ్యక్షునిగా నియమితులైన మల్లగారి శ్రీనివాస్ గుప్తా మాట్లాతడుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## సింగిల్‌విండో డైరెక్టర్ అండాలు మృతి

బీబీనగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన సింగిల్‌విండో జైనపల్లి డైరెక్టర్ కొంగల అండాలు అనారోగ్యంతో శనివారం రాత్రి మృఆతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి అండాలు మృతదేహంపై పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్, డైరెక్టర్లు సంకూరి నాగరాజు, బాల్‌రెడ్డి, సత్తయ్య, జిట్టా నర్సిరెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, చింతల గణపతి, కురుమిళ్ల కృష్ణారెడ్డి, సిఈఓ శివ, సిబ్బంది తదితరులున్నారు.

## భట్టుగూడెంలో బిజెపి సభ్యత్వ నమోదు

బీబీనగర్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం భట్టుగూడెం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేప ట్టారు. బూత్ అధ్యక్షులు దుంప శ్రీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదుకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్, మండల పార్టీ అద్యక్షులు ఇంజమూరి ప్రభకార్, రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు మోహినోద్దిన్, దాసపోయిన శ్రీశైలం, నర్ర విజయ్, మేకల అశోక్, నర్రా చింటూకుమార్ యాదవ్ తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు చేయించారు.

# రేషనలైజేషన్ జీవో నిబంధనలను మార్చాలి

**- టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల పనిసర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేస్తూ హేతుబద్దీకరణ జీవో 25నిబంధనలను మార్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్‌లో ఆదివారం జిల్లా కమిటీ సమావేశంను జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ప్రతీ తరగతికి ఒక గది, ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి పరిచి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించాల్సి ఉండగా అశాస్త్రీయమైన ఆర్‌సీ 1267 ద్వారా జీవో 25ని అమలు చేయాలని పాఠశాల విద్యాసంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11నుంచి 60మంది విద్యార్థులకు ఇద్దరు, 90వరకు ముగ్గరే



ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైనదని అన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యాశాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయకుండా కొత్తరాగం ఎత్తి జీవో 25అమలు చేయాలనడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర, ఆఫీస్ పనుల నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఒకవైపు పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని గగ్గోలు పెట్టే ప్రభుత్వం మరో వైపు పాఠశాలల్లో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేస్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేసే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్.రాజు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశం లేదా అనే అనుమానం వ్యక్తంచేశారు. డీఎస్సీ నియామకాలు వెంటనే చేపట్టాలని బదిలీ అయి రిలీవ్‌కాని ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి మాట్లాడుతూ ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియంబర్స్‌మెంట్ జిల్లా ప్రావిడెంట్ ఫండ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవు బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వై.వజ్రయ్య, సిహెచ్.సత్యనారాయణరెడ్డి, యు.శ్రీహరి, కె.శ్రీరామ్, బానోతు వెంకన్న, కె.సునంద, దూడల రమేష్, యం.ప్రభాకర్ పాల్గొన్నారు.

## పేదవిద్యార్థులకు అందనిద్రాక్షలా ప్రభుత్వ విద్య

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*




పేద వద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షలా అవుతుందని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి బానోతు ధర్మభిక్షం అన్నారు. జనగా మ జిల్లాకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ధర్మభిక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా అక్రమార్కులతో కుమ్మక్కవుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన దుస్తుల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. అదేవిధంగా అక్రమ డిప్యూటేషన్ల విషయంలో జరిగిన విచారణ పై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు అనేకం ఉన్నాయని, వాటి పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ లేవని, వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో గ్రామస్థాయిలో ఓట్లకోసం సీట్లకోసం పాటుపడతారు కానీ పాఠశాలల్లో కనీస అవసరాలు తీర్చడంలో వాళ్ల ఎమ్మెల్యే ఎంపీ నిధులు కేటాయించి సమస్య పరిష్కారం ఎందుకు చూపరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఎంపీలు విద్యారంగంపట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే నిధులు కేటాయించి సమస్యల పరిష్కారంకోసం చర్యలు చేపట్టాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో జిల్లా కార్యాలయాలు ముట్టడితోపాటు ఎమ్మెల్యే, ఎంపీల ఇండ్ల ముట్టడి కార్యక్రమం చేయడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ అక్రమాలపై పోలీసుల ఆరా

*రఘునాథపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

గత రెండురోజులుగా పత్రికల్లో పీఏసీఎస్ కంచనపల్లిలో జరిగిన అక్రమాలు, వరుస సస్పెన్షన్లపై వార్తాపత్రికల్లో కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఆదివారం వెస్ట్ జోన్ డీసీపీ, రూరల్ సీఐ ఇద్దరు జనగామ జిల్లా సహకార సంస్థ అధికారి రాజేందర్‌రెడ్డితో ఫోన్‌లైన్‌లో మాట్లాడుతూ పీఏసీస్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే ఆధారాలతో సహా ఫిర్యాదుగను అందిస్తే తప్పకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు డీసీవోతో చెప్పడం జరిగినట్లు సమాచారం.

## గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో ఆర్యవైశ్యుల నిరసన

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*



జనగామ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీల తోనిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పుచేస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ఆదివారం జనగామ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవలను గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు అని నామకరణం చేస్తే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం సురవరం ప్రతాప్‌రెడ్డి పేరుపెట్టాలని అమరజీవి పేరు మార్చడం సమంజసం కాదని ప్రతాప్‌రెడ్డి పేరును వేరే ఇంకో కొత్త పథకానికి పెట్టాలి కానీ ఉన్న పేరు మార్చి పెట్టడం సమంజసం కాదని, ఇలా పెట్టడం ఆర్యవైశ్యులను కించపర్చడమేనని, వెంటనే క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకొని పొట్టిశ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్, జనగామ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్రగుప్తా, మహాసభ ప్రధాన కార్యదర్శి జైనరమేష్, నాయకులు లగిశెట్టి వీరలింగం, గొడిశాల శివరామకృష్ణ, గట్టు శ్రీను, ఐత శ్రీనివాసులు, గందె వేణు, కందుకూరి శ్రీనివాస్, అల్లాడి మహేశ్వర్, బెల్దే శ్రీధర్, గౌరిశెట్టి బాలలింగం, ఎర్రం ప్రసాద్, కాసం విజయ్‌కుమార్, నాళ్ల మధు, కందుకూరి కైలాస్, కొడితాల చంద్రమోహన్, బెల్దె అంజయ్య, లగిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కా రామయ్య ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం

*పాలకుర్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రం మల్లంపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జిలకర శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయన కుటుంబానికి 25కేజీల బియ్యంను డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ తరపున గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య అందించగా బాధిత కుటుంబానికి కవి, రచయిత డాక్టర్ జిలకర వెంకన్న అందచేశారు. కార్యక్రమంలో జిలకర కృష్ణాకర్, సంఘ సేవకులు ఎల్లబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యరుగండ్లపల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

...25సంవత్సరాల తరువాత అపూర్వ కలయిక

...ఆనందోత్సాహాలతో పూర్వ విద్యార్థులు



**మర్రిగూడ,22,సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండలంలోని యరుగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంతో ఘనంగా రజతోత్సవాన్ని జరుపుకన్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాద్యాయులను శాలూలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. తాము చదువుకున్న పాఠశాలలో 10వ తరగతి తరగతిలో ఉపాద్యాయులు, విద్యార్థులు మధ్య జరిగిన తీపి గుర్తులను, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు తమ కుటంబ నేపథ్యం, చేస్తున్న వృత్తి, ఉద్యోగాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుమందుగా పాఠశాల ప్రధానో పాద్యాయురాలు మాలతి జ్యోతి ప్రజ్వలన గావించారు. వందేమాతరంతో ప్రారంభించి జాతీయ గీతంతో ముగించారు. ప్రతి ఒక్క ఉపాద్యాయుడిని ఆత్మీయ అభిమానంతో సత్కరించిన అనంతరం పాల్గొన్న పూర్వ విద్యార్థిని విద్యార్థులకు ఉపాద్యాయులు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో కార్యాచరణ కుటుంబంతో ముడిపడి ఉంటుందని ఏలాంటి కార్యక్రమాలకైనా కుటుంబాలతో హాజరైతే మరింత బాగుంతుందని సూచించారు. చదువు సంస్కారంతో ముడిపడి ఉన్నందున తమ పిల్లలను తీర్చి దిద్దేందుకు క్రమ శిక్షణతో ముందు జాగ్రత్త చర్య చేపట్టే విదంగా అంశాలను వివరించారు. అనంతరం తమ బ్యాచ్ గుర్తుగా ఒక కంప్యూటర్‌ను పాఠశాలకు అందజేస్తామని ప్రాదానోపాద్యాయురాలికి పూర్వ విద్యార్థులు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు మల్లయ్య, రవీందర్‌రావు ,ప్రకాష్, సుదాకర్, కె.ముత్యాలు గౌడ్, రమాదేవి, మంజుల ,రామిరెడ్డి, లక్ష్మయ్య, పూర్వ విద్యార్థులు రాజేష్‌కుమార్., ప్రవీణ్ కుమార్, వెంకటరమణ, రామాచారి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, రాము, రఘురాములు, సునీత, అనుజ, ధనలక్ష్మి, కృష్ణవేణి, రాణి, శ్రీలత, శేఖర్, పురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

..కీసర సంతోష్‌రెడ్డి

*మోతె,22సెప్టెంబర్,ప్రభాతవార్త:*



రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతిరెడ్డిల సహకారంతో మండలానికి ఎస్సారెస్పి జలాలు చేరుకున్న సందర్భంగా ఆదివాంర మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో ఎస్సారెస్పీ కాలువలో పసుపు కుంకుమ, పూలు చల్లి కొబ్బరికాయ కొట్టి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో నీళుల తీసుకురావాలని వేడుకున్నా పట్టించేకోలేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల కార్యదర్శి మండవ శ్రీను, రైతులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలైన అర్పిస్తాం..అండర్ పాస్ అడ్డుకుంటాం

తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట-జనగాం హైవే పైన ఏర్పాటు చేసే అండర్ పాస్‌ను ఆమరణ నిరహార దీక్ష చేసి ప్రాణాలను పణంగా పెట్టైనా అడ్డుకుంటామని అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారం చేసుకునే ఎంతోమంది జీవితాలు అండర్ పాస్ నిర్మించడం వల్ల అంధకారమైపోతాయని చెప్పారు. వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్‌రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లు ఉంటుందని తెలిపారు. సూర్యాపేట-జనగాం, వలిగొండ-తొర్రూర్ రోడ్డుకు ఇరుప్రక్కల ఎంతోమంది చిరు వ్యాపారులు చిన్నచిన్న షాపులు పెట్టుకొని, రోడ్డు పక్కన తోపుడు బండ్లు, బట్టి కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని, అండర్ పాస్‌తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బ తింటాయని సుమారు 500 కుటుంబాలు. ఆయా షాపులలో పనిచేసే మందితో కలిపి 1000 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. తిరుమలగిరి అభివృద్ధికి అడ్డుకట్ట వేయకుండా ఉండాలని ఇంతకుముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో హైవే రోడ్డు నిర్మాణం అధికారులకు విన్నవించి నిరసనలు తెలిపిన పట్టించుకోకపోవడంతో 23వ తేదిన అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతున్నామని చెప్పారు. అండర్ పాస్ కాకుండా తెలంగాణ చౌరస్తాలో రోడ్డు నిర్మాణం చేసి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని లేకుంటే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి వెళ్లాలని ప్రజల అభిప్రాయం కూడా అదే ఉందని చెప్పారు. ప్రజాభిప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వం పనులు చేయాలని తెలిపారు. ఎంతోమంది చిరు వ్యాపారుల జీవితాలు అంధకారం చేసే విధంగా రోడ్డు అండర్ పాస్ నిర్మాణం చేయడం వలన చిరు వ్యాపారుల జీవనాధారం పోతుందని ఆమరణ నిరహార దీక్షకైనా సిద్ధపడతామని అండర్ పాస్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వాలు వ్యతిరేకంగా పనులు చేయవద్దని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు అండర్ పాస్ లేకుండా బైపాస్ రోడ్డును తీసుకోని లేదా ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసి వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కొమ్మినేని సతీష్‌కుమార్, మూల రవిందర్‌రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, కొండల్‌రెడ్డి, కందుకూరి సోమన్న, రాంబాబు, భాస్కర్, మధు, నాని, కందుకూరి ప్రవీణ్, అనగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600ల చొప్పున వేతనం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కమూ ్యనిస్ట్ పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వ ం నిర్వీర్యం చేయాలని చూస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ వేతనం రూ.600లు చెల్లించాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ బంజరు రెవిన్యూ, పోరంబోకు, భూదాన భూములు, భూస్వాముల అధీనంలో ఉన్న మిగులు భూములు తదితర అన్ని రకాల భూములను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, సామాజిక భద్రత, మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలు, మున్సిపాల్టీ, కార్పోరేషన్లలో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యంలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత

## గ్రీన్ క్లబ్ సేవలు విస్తరిస్తాము

ప్రభాతవార్త, సూర్యాపేట :

సమాజసేవలో గ్రీన్ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్ అన్నారు. ఆదివారం సూర్యా పేట జిల్లా కేంద్రంలో లోని బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట 8వ వార్షికోత్సవం సర్వసభ్య సవ వావేశంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావ రణ పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తేనే ముందు తరాలకు భవి ష్యత్ బాగుంటుందని అన్నారు. పెరుగుతున్న కాలుష్యానికి విరుగుడు పచ్చదనాన్ని పెంచడమేనని పేర్కొన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. పుడమికి, పర్యావరణానికి ఎంతో హాని చేసే సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలని కోరారు. ప్రతి ఒక్కరు చేతి సంచులను త్వరగా ప్రకృతిలో కలిసిపోయే వస్తువులనే వినియోగించాలని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక దినాలలో మొక్కలను నాటి సంరక్షించాలని అన్నారు. వేడుకలలో డిస్పోసల్ ప్లేట్స్, గ్లాసులకు బదులు స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థి దశనుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పలువురు సభ్యులు భవిష్యత్తు కార్యాచరణపై సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్, పిఆర్‌ఓ గండూరి కృపాకర్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, వ్యాపారవేత్త ముప్పారపు నాగేశ్వరరావు, రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, చల్లా లక్ష్మీకాంత్ హీరో షోరూం అధినేత రాచర్ల కమలాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రవణ్, రిటైర్డ్ లెక్చరర్ పోతుగంటి లక్ష్మీనారాయణ, యోగా గురువు చాడపాపిరెడ్డి, భాస్కరాచారి, కక్కిరేణి చంద్రశేఖర్, పబ్బతి వేణుమాధవ్, కొత్త మల్లిఖార్జున్, గుండా ఉపేందర్, తికుళ్ళ సాయిరెడ్డి, నరేందుని విద్యాసాగర్‌రావు, కందిమల్ల రమేష్, దారం శ్రీనివాస్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్, కర్నాటి నాగేశ్వరరావు, బిక్కుమల్ల ఉపేందర్, బాలకృష్ణ, చలపతిరావు, శ్రీదేవి, పద్మ, హేమమాలిని, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం,22,సెప్టెంబర్,ప్రభాతవార్త:

త్రిపురారం విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు ఈ నెల 23న ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ నాగేళ్ల రవీందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న కురిసిన అకాల వర్షాలతో ఏర్పడిన ఉరుములు,మెరుపులతో 8ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని,దాని పునరుద్ధరణ కారణంగా ఉప కేంద్రం పరిధి లోని త్రిపురారం ,సత్యనారాయణపురం ,బెజ్జికల్, దుగ్గేప ల్లి, మర్రిగూడెం, కంపసాగర్,కోమటిగూడెం,ముకుందాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ,వినియోగదారులు సహకరించాలని కోరారు

# గ్రామ సమస్యలను పట్టించుకోని అధికారులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

గ్రామ సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సీపీఎం పార్టీ 8వ గ్రామ మహాసభను రెబ్బ హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని వార్డుల్లో మూడు నెలల నుండి వీధిలైట్లు లేక గ్రామ ప్రజలు చీకట్లలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించాలని, లేనిచో గ్రామ పెద్దలందరికీ పెద్ద ఎత్తున ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు తొందరగా ఎన్నికలు జరిపి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా తూటి వెంకటేశం, సహాయ కార్యదర్శిగా తూటి కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొక్కొండ లింగయ్య, తూటి స్వామి, మల్లయ్య, రాజమల్లు, లక్ష్మీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

## :సిపియం జిల్లా కార్యదర్శి జహాంగీర్

రామన్నపేట, సెప్టెంబరు22 ప్రభాతవార్త

జమిలి ఎన్నికల పేరుతో భారత ప్రజాస్వామిక,రాజ్యాంగ విలువల్ని ద్వంసం చేసేందుకు బిజెపి ప్రభుత్వం యత్నిస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ అన్నారు.ఆదివారం స్థానిక మత్స్యగిరి లక్ష్మినర్సింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో జరిగిన రామన్నపేట టౌన్ సిపియం పట్టణ 17వ మహాసభకు ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ ఒకే దేశం – ఒకే ఎన్నిక పేరుతో బిజెపి ప్రజలను గందరగోళపరిచే కుట్ర చేస్తుందన్నారు.భారతదేశం అనేక విభిన్న సంస్కృతి ,సాంప్రదాయాలకు ప్రతీకగా ఉన్నది.ఆ రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితుల రిత్యా ఎన్నికలు జరుగుతాయి.మధ్యలో ప్రభుత్వాలు రద్దవుతాయి ఉప ఎన్నికలు వస్తుంటాయి కానీ ప్రభుత్వ అనాలోచిత చర్యతో ప్రజాస్వామిక విలువలు ద్వంసం అవుతాయన్నారు.ఆర్ఎస్ఎస్ వ్యక్తిగత ఎజెండాను దేశం మీద రుద్దే యత్నం చేస్తుందన్నారు.అధ్యక్ష తరహా పాలనను తీసుకువచ్చేందుకు యత్నిస్తుందన్నారు.జమిలి ఎన్నికల కుట్రను దేశ ప్రజలు తిరస్కరించాలని అన్నారు.రామన్నపేట పట్టణ మహాసభ సందర్భంగా సీనియర్ నాయకుడు పాల్వంచ శంకరయ్య ఆవిష్కరించారు.అనంతరం సిపియం పట్టణ నూతన శాఖ కార్యదర్శిగా మునికుంట్ల లెనిన్,సహాయ కార్యదర్శిగా కందుల హనుమంతు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,గాదె నరేందర్,మండల కమిటి సభ్యులు మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు,బావండ్లపల్లి బాల రాజు,నాయకులు గొరిగె సోములు ,పాల్వంచ జగతయ్య,ఆముద ఆంజనేయులు,బావండ్లపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.






# భీమారం గ్రామం వద్ద మూసీ నది ప్రవాహంలో చిక్కుకున్న పశువుల కాపరులు

## నిర్లక్ష్యంగా నీటిని వదిలిన ప్రాజెక్టు అధికారులు కాపాడిన పోలీస్ ఫైర్ సిబ్బంది





నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

కేతేపల్లి మండలం భీమారం గ్రామం వద్ద మూసినది పరివాహంలో చిక్కుకున్న ఇరువురి బాధితులను పోలీస్ ఫైర్ శాఖల సిబ్బంది రిస్క్ చేసి కాపాడారు. మూసి ప్రాజెక్టు రిజర్వాయర్‌కు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ప్రవాహం పెరగడంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మూసి నదిలోకి నీటిని వదిలారు. ఇది తెలియని భీమవరం గ్రామానికి చెందిన ఇరువురు పశువుల కాపరులు బయ్య గంగయ్య సరుగు బాలస్వామిలు తమ పశువులను కాసేందుకు నదిలోకి వెళ్లారు. ప్రవాహం పెరగడంతో నదిలో వీరు ఇరువురు చిక్కుకున్నారు. సమాచారం తెలుసుకున్న ప్రాజెక్టు అధికారులు గేట్లను బంద్ చేశారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు కేతేపల్లి నకిరేకల్ పోలీస్ ఫైర్ సిబ్బంది రెవెన్యూ మూసి ప్రాజెక్టు అధికారులు భీమారం బ్రిడ్జి వద్దకు చేరుకోని రిస్క్ ఆపరేషన్ చేసి వారు ఇరువురిని రక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఇన్‌చార్జి ఆడియో వందనపు శ్రీదేవి, రూరల్ సేవ కొండల్‌రెడ్డి, టౌన్ సిఐ రాజశేఖర్, కేతేపల్లి ఎస్ఐ శివతేజ, కేతేపల్లి తహసీల్దార్ మధుసుదన్‌రెడ్డి, సూర్యాపేట ఫైర్ స్టేషన్ సిబ్బంది ఫైర్ ఆఫీసర్ జాయిన్ అయ్యా, లోడింగ్ ఫైర్ మెన్ నాగయ్య, ఫైర్ మెన్ ప్రభాకర్, మరియు మూసినది చంద్రశేఖర్, మూసి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా జైలులో ముగ్గురికి పదోన్నతులు

నల్గొండ 22 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా జైలులో హెడ్ కానిస్టేబుల్ చింత వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్‌గా, కానిస్టేబుళ్లు గుండ్లపల్లి గిరిబాబు, జిల్లపల్లి సైదులు, హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు లభించాయి. జైలు సూపరిండెంట్ జి.ప్రమోద్, జైైలర్లు, బాలకృష్ణ, నరేష్, వెంకరెడ్డి, పోలీసు మిత్రులు రమాకాంత్, శ్రీరాం, వస్కుల శ్రవణ్, గణేష్, ప్రవీణ్, గోవిందు, నాగరాజు, రమేష్‌రెడ్డి తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

# కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు

నల్లగొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడ సరైన విధానం కాదు అని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు, మూడు వార్డులలో జరుగుతున్న సీపీఎం శాఖ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒక దేశం ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వ కేంద్ర క్యాబినేట్‌లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రైతు భరోసా, రుణమాఫీ కొంతమంది మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులందరికి కూడా రుణమాఫీ వర్తింప జేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దేశంలో బీజేపీ అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్ప కొట్టాలని ఆయన కార్య కర్తలకు పిలుపునిచ్చారు. సీపీంఎ జల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషాం మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభానికి ముందు ఆ పార్టీ జెండాను సీనియర్ నాయకులు మైల యాదయ్య ఎగురవేశారు. మహాసభలకు అధ్యక్ష



వర్గంగా మైల యాదయ్య ఆకిటి లింగమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శులు కుంభం కృష్ణారెడ్డి, అద్ధంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండంపల్లి సరోజు,రుద్రాక్ష శేఖర్, రుద్రాక్ష యాదయ్య, దండెంపల్లి దశరథ, రుద్రాక్ష రామచంద్రు, బుజ్జమ్మ, సాగర్ల మల్లయ్య, ఠాకూర్ కవిత, జానయ్య, నర్సింహ, ఉయ్యాల గోపయ్య, లక్ష్మి, గండమల్ల రాములు, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ వేలం 42 వేలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎస్స కాలనీ అంబేద్కర్ నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో బాగంగా నెలకొల్పిన వినాయక విగ్రహానికి గత 15 రోజులుగా ఎంతో నిష్టగా పూజాది కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాల ముగింపు సందర్భంగా వినాయకుని శోబాయాత్రను నిర్వహించారు.అంతకుముందు స్వామి సన్నిధిలో నిత్య పూజలందుకున్న లడ్డూ వేలంపాటను నిర్వహించగా పట్టణ కేంద్రానికి చెందిన బోడ చంద్రశేఖర్ (ధోని భాయ్ యువ సేన) రూ.42,000/-లకు కైవసం చేసుకున్నారు.ఆయనకు కుటుంబ సభ్యులకు కమిటి సభ్యులు అభినందనలు అందజేస్తూ లడ్డూను అందించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టెండర్లలో గుత్తేదారు చక్రం..!

– ఆసుపత్రికి ఇంప్లాంట్స్ సరఫరా..!!


ప్రభాతవార్త - నల్లగొండ:




నల్లగొండ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో రోగులకు సరఫరా చేసి ఇంప్లాంట్స్ సరఫరా చేసే గుత్తేదారు ఎంపికను అక్కడ పనిచేసే సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు తనకు నచ్చిన ఓ గుత్తేదారుకి టెండర్ దక్కేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సీనియర్ అసిస్టెంట్ స్థాయి అండతో టెండర్లు వేసే రోజు సదరు గుత్తేదారు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అధికారలు చాంబర్‌లోనే ఉండి వేరే వాళ్ళు వేయకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై ఆరోజు సీసీ కెమెరాలు ఫుటేజ్ పరిశీలిస్తే అక్కడ ఏం జరిగింది అనే విషయాలు పూర్తి స్థాయిలో వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కోణంలో ఉన్నతస్థాయి అధికారులు పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. టెండర్ల ప్రక్రియలో కేవలం ముగ్గురు మాత్రమే పాల్గొనేలా చేసే అందులో ఆధిపత్యం ఉన్న సదరు వ్యకిత టెండర్ దకి్కంచుకోవడానికి మార్గం సుగమం చేసుకునేలా కసరత్తు జరిగినట్లు తెలిసింది. నేడో, రేపో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఈ టెండర్లను ఓపెన్ చేయనున్నారని సమాచారం. పూర్తి నిబంధనలు పాటించిన గుత్తేదారులకు మాత్రమే టెండర్ దక్కేలా చూడాలని గుత్తేదారులు వాపోతున్నారు.

# రక్తదాతలకు ఇన్సూరెన్స్ సదుపాయం

నల్లగొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదానానికి యువతను ప్రోత్సహించేందుకు రక్తదాన పరంగా వెనకంజలో ఉన్న ప్రాంతాలలో రక్తదాన శాతం పెంచేందుకు నెగటివ్ రక్తదాతలకు ఇన్సూరెన్స్ సదుపాయం ఇస్తూ వారిని ఇంకా ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర రక్తదాతల యూనియన్ పని చేస్తుందని మాతృదేవ, పితృదేవ భవ సంస్థ ఆర్గనైజర్ నవీన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల ఆవరణలో జరిగిన ఉమ్మడి జిల్లా రక్తదాన వాలెంటీర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ నవీన్, షారోజ్, సుదర్శన్ రెడ్డి, ఫౌండేషన్ వేణుగోపాలచారి, ఫౌండేషన్ రాం వంశీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



జిల్లా గ్రంధాలయ అభివద్ధి సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి సతీమణి రేగట్టె శోభ జన్మదినం సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో స్థానిక మాజి సర్పంచ్‌లు మల్గ రమణ బాలకృష్ణ లతో కలిసి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అర్చకులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, వేదాశీస్సులు అందజేశారు.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో అశ పెట్టుకున్నారని, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలనిఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ అన్నారు. అదివారం స్థానికంగా నిర్వహించిన సంఘం సమావేశంలోఅయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే చొరవ చూపిపరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డియర్నెస్ అలవెన్స్‌లలో కనీసం దసరా కానుకగా రెండు మంజూరు చేయాలని కోరారు. పీఅర్సీ నివేదికను తెప్పించుకొని వాటిపై ఉద్యోగ సంఘాలతో చర్చించి వచ్చే అర్థిక సంవత్సరం నుండి అమలు చేసేలాచొరవ చూపాలన్నారు. ఉద్యోగుల అరోగ్యానికి సంబంధించిన హెల్త్‌కార్డులు ఎటువంటి షరతులు లేకుండా కార్పొరేట్ వైద్యశాలలు వైద్యంఅందించేలా అదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ముందు బదిలీలు చేసిన రెవిన్యూ పంచాయతీరాజ్ ఉద్యోగులైన తహశీల్దార్, ఎంపిడిఓలనుపూర్వస్థానాలకు బదిలీ చేయాలన్నారు. అన్నిశాఖలో అర్హత ఉన్న ఉద్యోగులకు పధోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపినాయక్, సైదానాయక్, లాలునాయక్,మక్లానాయక్, రమేష్, శ్రీనునాయక్‌తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించాలి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



తిరుపతి లడ్డూ తయారీలో జంతు కొవ్వును వాడారనే విమర్శలు భక్త సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తుందని టిటిడిపి రాష్ట్ర నాయకులుపోగుల సైదులుగౌడ్ అవేదన వ్యక్తం చేశారు. అదివారం స్థానికంగా అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, టిటిడిమాజీ ఛైర్మన్లు వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మాజీ ఈఓ దర్మారెడ్డిలు శిక్ష అనుభవించక తప్పదన్నారు. తిరుమల శ్రీవారు ప్రపంచ వ్యాప్తంగాకోట్ల మంది భక్తులు ఇలవేల్పు, స్వామి ప్రసాదాన్ని ప్రతి భక్తుడు పరమపవిత్రంగా స్వీకరించడమే కాక, అత్మీయులకు పంచిపెడుతారన్నారు. అందుకు సహకరించిన నాయకులు, అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్తలు మట్టరాజుయాదవ్, సతీష్‌గౌడ్, కరుణాకర్, రాజుగౌడ్, గోపియాదవ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## మండల సభ్యత్వ ప్రముఖ్ దాచేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా రాజపేట 100వ బూతులో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ మండల సభ్యత్వ ప్రముఖ్ దాచేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంఓల జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, సీనియర్ నాయకుడు చింతల కృష్ణ, కుడికాల నరేందర్, ఠాకూర్, శారదబాయి, పిప్కె చంద్రశేఖర్, చెన్న సాయి, గిరక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



బిఅర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం మిర్యాలగూడ నియోజవర్గంలోని అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల పెద్ద సైదయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. పార్టీ ఇన్సూరెన్స్ సభ్యుత్వం పొందిన సైదయ్యకు బిఅర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి మంజూరైన రూ.2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ జిల్లా వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వీరకోటిరెడ్డి, బాలాజీనాయక్, సేవ్యానాయక్, కొత్త మర్రెడ్డి,బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, పిల్లి సింగన్న, మధు, చిన్నా, కట్టెబోయిన నాగరాజు, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ 108 పైలెట్స్ అవార్డులకు ఎంపికైన సోమేష్, అరుణ్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల సోమేష్, బీరావత్ అరుణ్‌నాయక్‌లు రాష్ట్ర ఉత్తమ 108 పైలేట్లు అవార్డులు పొందారు. అత్యావసర సేవా విభాగంలో ఉన్న 108లో గత 16ఏళ్లుగా పనిచేస్తూ, క్షతగాత్రులను రక్షించడంలో, సకాలంలో అసుపత్రికి చేర్చడంలో ప్రథమ చికిత్సఅందించడంలో అత్యుత్తమ ప్రతిభకనబరిచారు. వారి సేవలను గుర్తించి ప్రముఖ సంస్థ స్టార్ పైలెట్ అవార్డులను అందజేసి గౌరవించింది. జిల్లా సూపర్‌వైజర్ మధు, ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్‌ల సమక్షంలో అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.







## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కార్యదర్శి నాగరాజు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళితమోర్చా జిల్లా కార్యదర్శి ఉబ్బపల్లి నాగరాజు అన్నారు. అదివారం పట్టణంలోని 34వ వార్డులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూబిజెపి పార్టీ సభ్యత్వం తీసుకొని నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత ప్రముఖ్ కంచుకోముల వేణు, పట్టణ ప్రధానకార్యదర్శి దాసరి శివ, సీనియర్ నాయకులు మండల సోములు, ఉబ్బపల్లి నాగార్జున, దైద సోములు, మండల మహేష్, కృష్ణ, కొండల్, ప్రసాద్, శ్రీను, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మల్లు గౌతమ్‌రెడ్డి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నూతన కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న పట్టణ, మండల పారిశ్రామిక కేంద్రాల్లో కొత్త చట్టాల ప్రతుల దగ్ధం, నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. అదివారం స్థానిక లారీ డ్రైవర్ యూనియన్ సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పాటుచేసుకుంటారని, వారి సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు ప్రభుత్వం నుండే వచ్చే పథకాలు, సౌకర్యాలు పొందేందుకు వీలుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను తీసుకవచ్చిందని, వాటి ద్వారా కార్మికులకు సంక్షేమపథకాలు వర్తించకుండా పోతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా నేడు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలుచేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కోమల నరసింహ, సిఐటియు నాయకులు సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కుర్రారం వాసి మృతి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన జూకంటి చిన్న ఐలయ్య ఆదివారం భువనగిరి సమీపంలోని హైవే రోడ్డుపై ప్రమాదవశాత్తు మృతి చెందాడు. తన బావ రావుల బీరయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యూ టర్న్ చేసుకునే క్రమంలో అదే సమయంలో వేగంగా కారు వచ్చి వీరిని ఢీ కొట్టింది. తీవ్ర గాయాల పాలైన చిన్న ఐలయ్య ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయంపై భువనగిరి పోలీసులు కేసు నమోదు చేసారు.

## కొండమల్లేపల్లి బంజారా సేవా సంఘం అధ్యక్షులుగా

### అధ్యక్షులుగా ఎన్నికైన రమావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): కొండమల్లేపల్లి బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా బంజారా సంఘం సీనియర్ నాయకుడు రమావత్ బాలునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కే ంద్రంలోని మార్కెట్ యార్డులో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, బంజారా సేవా సంఘం ముఖ్య నాయకుల సమక్షంలో మండల అధ్యక్షుడిగా రామావత్ బాలు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా నేనావత్ లక్కీ దాస్ నాయక్, నూతన అధ్యక్షులుగా రమావత్ లాలునాయక్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ సురేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా నేనావత్ జీవన్ సింగ్‌లను సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అనంతరం నూతన సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రమావత్ లాల్ నాయక్ మాట్లాడుతూ నా అనుభవాన్ని గౌరవించి నామీద నమ్మకంతో ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న సందర్భంగా బంజారా సోదరులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బంజారా ఐక్యతకు సహకరిస్తానని మండలంలోని అందరిని కలుపుకొని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధికి చెందిన రాష్ట్ర స్థాయి గిరిజన ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాజాపేట మండల కార్యదర్శిగా కటికల రామచంద్రం



రాజాపేట ప్రభాతవార్త: సీపీఎం రాజాపేట మండల కార్యదర్శిగా సింగారం గ్రామానికి చెందిన కటికటల రామచంద్రం సీపీఎం మండల మహాసభలో ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు వివరాలు చెప్పారు. మండల కమిటీ సభ్యులుగా కత్తుల నర్సిరెడ్డి, పబ్బెజు రాధమ్మ, మల్లేశం, పుష్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన చిక్కుడు నరసయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబాన్ని ఆదివారం ప్రజా సేవా సమితి సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి సేవా సమితి తరఫున 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు బైకని బీరప్ప, పోతరాజు శేఖర్, మాటూరి బాలరాజు గౌడ్, దొడ్డి సత్యం, గణపురం శ్రీకాంత్, గ్రామ ప్రజలు తిరుమణి బాలయ్య గౌడ్, చిదారపు నర్సయ్య గౌడ్, దొడ్డి వెంకటయ్య, గుమ్ముల నాగేందర్, మీస సత్తయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌటే లక్ష్మణ్ సాయం



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రం లోని కొత్త కాలనీలో తాళ్లపల్లి వెంకటేష్ అనే వ్యక్తి మరణించగా ఆదివారం గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ రూ.5వేల ఆర్థిక సాయం చేసి కుటుంబాన్ని పరామర్శించారు. చెలిమిడి వెంకటేష్ రూ.2వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోపాల జస్వంత్, కొత్త కనకయ్య, గౌటే రాజు, చింతల దాస్, రామ్ గళ్ళ శీను, కోయ మధు, తాళ్లపల్లి ప్రవీణ్, మేకల ప్రసాద్, మామిడి చంద్రమౌళి, సిరిపంగ నరసింహులు, దొంతి రమేష్, పరిమళ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, చిన్న, పుల్లంగారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం



పెద్దపూర, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 16 సంవత్సరాల తరువాత ఘనంగా ఒకే ప్రదేశంలో కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనటి పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 16 సంవత్సరాల తరువాత నాటి పూర్వ విద్యార్థులంతా ఒకే ప్రదేశంలో కలవడంతో వారి ఆనందానికి హద్దులే లేకుండా పోయాయి. తమకు విద్యాబోధన గాంచిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు కూన్‌రెడ్డి రాంరెడ్డి, కర్నాటి మునిరెడ్డి, లక్ష్మారెడ్డి, గుంటుక రామాంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోవిందరెడ్డి, శంకరాచారి, సాలోమీ, రాములు, పూర్వ విద్యార్థులు జగన్, దిలీప్ రెడ్డి, చంద్రశేఖర్, శంకర్, లాలు, అంజి, వెంకట్ రెడ్డి, శ్రీను, అనూష, రాణి, పద్మ, శ్వేత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ డ్రెస్సులు అందజేత



తిరుమలగిరి 22 ప్రభాతవార్త: తాటిపాముల గ్రామానికి చెందిన అభ్యుదయ యువజన సమైక్య సభ్యులకు ఇదే గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీదేవి హరికిషన్‌రావు కబడ్డీ డ్రెస్‌లను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్, ప్రధాన కార్యదర్శి కె.సంతోష్‌కుమార్, బోయపెల్లి కిషన్, కందుకూరి కాంతయ్య, పులిమామిడి యాదగిరి, కాక్ర్ల రమేష్, వయ్యాల సురేష్, దయా యాదవ్, డి.కృష్ణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మృత్యుతో పోరాడి తనువు చాలించిన జూనియర్ లైన్మెన్

అడ్డగూడూరు ప్రభాతవార్త: ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లి 8 మాసాలుగా మృత్యువుతో పోరాడి తనువు చాలించిన సంఘటన ఆదివారం మండలంలోని చిర్రగ నాదూరు గ్రామంలో చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే ఎస్‌కె.మెసిన్ పాషా(25) విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్‌గా ఉద్యోగంలో చేరిన రెండు నెలలు గడవకముందే ఆత్మకూరు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్‌కు తరలించారు. అప్పటికే మోసిన్ పాషా కోమాలోకు వెళ్లాడు. 8 నెలలుగా ఉన్న చిరస్థిరాస్తులను అమ్మి మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేసిన ప్రయత్నాలన్నీ ఫలించలేదు. వృద్ధాప్యంలో అండగా ఉంటాడనుకున్న కుమారుడు మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.

## సూర్యాపేట వార్త

## తోటి జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):




15ఏళ్లుగా తమతోపాటు జర్నలిస్టుగా పని చేసిన తోటి జర్నలిస్ట్ బోయిల్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి జర్నలిస్టులు విరాళాలు సేకరించి మృతుని కుటుంబానికి లక్ష,8వేల రూపాయలను వారి కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఆత్మకూర్ ఎస్ మండలం నమస్తే తెలంగాణ జర్నలిస్ట్‌గా పని చేసిన మండల కేంద్రానికి చెందిన బోయిల్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ మండలానికి చెందిన తోటి జర్నలిస్టులు దాతల సహకారంతో ఒక లక్ష 8 వేల రూపాయల నగదును చంద్రశేఖర్ కుటుంబానికి అందజేశారు. 15 సంవత్సరాలుగా పని చేసి పత్రికపరంగా మండలంలోని ప్రజలకు సేవలు అందించారని చంద్రశేఖర్ సేవలను కొనియాడారు.శేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ భూపతి రాములు,జలగం మల్లేష్,జంగా జానయ్య, మద్ది మల్లేష్,సుందర్,సైదులు, మేడి కృష్ణ,జిల్లా రాములు,సైదులు,స్థానిక జర్నలిస్టులు ,మాజీ ఎంపిపి భూరెడ్డి సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ఉద్యోగ ప్రకటన

నూతనకల్,22సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న స్వీపర్/స్కావెంజర్ పోస్టులకు ఉద్యోగ ప్రకటన విడుదల చేసినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ ,పాఠశాల ఎస్ఓ మాధవిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగానికిగాను ఆసక్తిగల అభ్యర్థులు మండలంలో స్థానికత కలిగి ఉండి 7వ తరగతి ఉత్తీర్ణత పొందిన మహిళా అభ్యర్థులు 18 నుండి 45 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తును కెజిబివి ఎస్ఓ కార్యాలయంలో అందజేయాలని ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

పెన్‌పహాడ్,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన రవీందర్ సంధ్య దంపతుల కువ ర్తె శ్రీనిక అన్నప్రాసన కార్యక్రమాన్ని స్థానిక సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద ఆది వారం నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్నగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వ దించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి శ్రీనిక ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అన్నారు. తమ కుమార్తెను ఆశీర్వదించిన వెంకన్నగౌడ్‌కు తల్లిదండ్రులు రవీందర్,సంధ్యలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆలయ ట్రస్ట్ చైర్మన్ బండి అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, వీరాస్వామి ,కుటుంబ సభ్యులు ధనమ్మ,తిదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడి సభ్య సమాజం తలదించుకునే ఘటన

### -దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహంపై దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అధ్యక్షులు ఇటుకల దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ.. దాడి చేసి దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రపంచం మేధావిగా సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సు కోరి భారత రాజ్యాంగాన్ని అందించడాని అటువంటి మహనీయుని జీవిత చరిత్ర తెలుసుకోకుండా ఆయన సమ సమాజ నిర్మాత అని ఇటువంటి దుశ్చర్యలకు ఎవరు పాల్పడకుండా మహనీయుల విగ్రహాల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సమాజ విద్రోహ సంఘటనలకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపక నర్సింహ, దర్గాయి హరిప్రసాద్, సిర్పంగా శివలింగం, ఆనంపట్ల కృష్ణ, బర్రె సుదర్శన్, కాంచపల్లి నర్సింగ్ రావు, సిరివంగా సుభాష్, గ్యాస్ చిన్న, నరికడవ మధు మాదిగ, అందే సాయి, బద్దుల సత్యనారాయణ, డాకురి ప్రకాష్, బండారు బల్ నర్సింహ, బండారు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నింధితులను వెంటనే శిక్షించాలి

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది, దీనిని ఆగ్రహించిన దళిత ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం ధర్నా చేయడం జరిగింది. యొక్క ధర్నా కార్యక్రమంలో స్థానిక విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను గుర్తించి వారికి చట్టరీత్యా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, మాదిగ సీనియర్ నాయకులు సందల శ్రీనివాస్, మాదిగ దుబ్బ దానయ్య, మాదిగ గొల్ల జాంగిర్, మాదిగ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రవికుమార్, కన్వీనర్ కొమ్ము సాయి కిరణ్ మహారాజ్, నవీన్, దళిత సంఘాల నాయకులు నల్ల లక్ష్మణ్, కొండమడుగు రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాట కైలాస్ తదితరులు పాల్గొన్నారు. మీసాల గణేష్, కలకొండ రమేష్, కలకొండ లింగస్వామి, చెరుకు మధు, మీసాల ఓం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మురుగునీరు రోడ్డు మీదకు రాకుండా మరమ్మత్తులు చేయాలి

### -సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బీనపల్లి నుండి కనుముక్కల గ్రామానికి వెళ్లే దారిలో భీమనపల్లి గ్రామానికి చెందిన మొత్తం మురుగునీరు రోడ్డుమీదికి వదలడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సభ్యులు మంచాలమధు, కల్కూరి బిక్షపతి, తిరుమలేష్, శ్రీధర్ యాదవ్, అశోక్, వెంకటేష్, బాలరాజు, ప్రభాకర్, శ్రీను, ఆనంద్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వట్టిపల్లి మల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అతని కుటుంబాన్ని గ్రామ యువకులు పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతరబోయిన శీను, వల్లలా మహేష్, తాళ్లపల్లి మహేష్, వేణు, ఉమేష్, తల్లము ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలని పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ కేంద్రంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జింకల కుమార్ తల్లి జింకల సుశీల అనారోగ్యం కారణంగా శనివారం మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## రాజాపేటలో శ్రీ శ్రీమన్నారాయణ మహిళా బృందం సామూహిక పారాయణం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ మహిళా సంఘ బృందం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, ర్యాపాక వైష్ణవి, అనిత తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులుగా మల్లగారి శ్రీనివాస్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ 2024-26 సంవత్సరానికి గాను వాసవి నిత్యాన్నదాన సత్రం సురేంద్రపురిలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా మహాసభ నాయకులు ఆగిరి వెంకటేష్, సరాబు లక్ష్మణ్ హాజరు కాగా ఎన్నికల ప్రక్రియలో మల్ల శ్రీనివాస్ ఒక్కరే నామినేషన్ వేయడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మల్ల గారి శ్రీనివాస్ ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, బీజీగా సంతోష్ కుమార్, అయితే రాములు, నోముల నవీన్, మహాసభ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణ పరిధిలోని బైపాస్‌లో గల వివేరా హోటల్ సమీపంలో హైదరాబాదు నుండి గుట్ట వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనక నుండి అతివేగంగా వచ్చిన కారు(టీఎస్ 03 ఈఆర్ 0472) ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన జూకంటి ఐలయ్య(47) తన బావ రాగుల బీరయ్య ఇద్దరూ కలిసి హైదరాబాదులో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఇద్దరినీ భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు ఐలయ్య అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కారు డ్రైవర్ కారుని వదిలేసి వెళ్లినట్లు సమాచారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా 39 సంవత్సరాలు నుండి గణపతి నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది, గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ గణనాధుని నిమజ్జన మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధుని లడ్డు రూ.2లక్షల 25వేలకు గంజి సౌమ్య దంపతులు వేలంపాటలో దక్కించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ మోటె రజిత రాజు, లక్ష్మీ నారాయణ స్వామి, దేవాలయ చైర్మన్ అంకం వినోద్, అంకం యాదగిరి, గునిగంటి మల్లేష్ గౌడ్, చేరాల చిన్న నరసింహ, కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు పెంచాలి

## - జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లాలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును పెంచేందుకు పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించిన జిల్లా బిజెపి సంస్థాగత సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే గుర్తింపు పొందిన పార్టీలలో అతిపెద్ద పార్టీ బిజెపిలో ప్రతి ఒక్కరు సభ్యత్వం పొందాల న్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో బూత్‌ల వారీగా 100కు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. భారతదేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకు వెళుతూ ప్రపంచ దేశాల గుర్తింపు పొందారన్నారు.



బిజెపి పార్టీ సభ్యత్వం పొందడం కోసం ఆన్‌లైన్ నమోదులో భాగంగా8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్, నాయకులు గుండెబోయిన వీరబాబు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్నహస్తం అందించిన విబిఎన్ ఫౌండేషన్ నిర్వాహకులు

*నాగార్జునసాగర్ 22 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్, హిల్ కాలనీకి చెందిన పగిడిమర్రి వెంకటేశ్వర్లు, కుమారి దంపతులు గత కొంత కాలంగా ఆర్థిక భారంతో మందులు కొనలేని దీనస్థితిలో ఉన్నారు. పగిడిమర్రి వెంకటేశ్వర్లుకి గుండె సమస్యతో రెండుసార్లు స్టంట్స్ ఫెలై గుండె బైపాస్ సర్జరీ అయిన నెలకే పక్షవాతం రావడం లక్షల్లో అప్పుల భారంతో అవస్థ పడుతున్న కుటుంబంలో అతని సతీమణి కుమారికి షుగర్ వ్యాధి వలన రెండు కాళ్ల పాదాల వేళ్ల సెప్టిక్ కావడంతో తొలగించి వేశారు. మూడు సంవత్సరాలుగా మందులకు నెలకు రూ.15 వేలకు పైగా ఖర్చులు అవుతుంది. ఈ మధ్యనే కుమారికి రెండవ పాదం సెప్టికై కాళి వేళ్లను తొలగించారని ఇప్పుడు వారి మందులకు నెలకు 25 వేలు పైన ఖర్చు చేయాల్సిన పరిస్థితి. గతంలో అప్పులు ఇచ్చిన వారికి చెల్లించలేక అప్పులు ఇచ్చే వారు లేక నెల నీకు మందులు కొనలేని దీనస్థితిలో ఉన్నారన్న విషయం తెలుసుకోని ఆ కుటుంబాన్ని ఆదుకోనుటకు ముందుకు వచ్చి ఆర్థిక



ఆపన్న హస్తం అందించిన విబిఎన్ ఫౌండేషన్ నిర్వాహకులు దాసరి నినన్, ఆ కుటుంబానికి 10000 రూ. ఆర్థిక సహాయం చేశారు. వీరితో పాటు మిత్రులు రాకం శైలేందర్ (చిట్టి), అలుపురి రామకృష్ణ, కారంపూడి శివ, మని తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు

*మధిరరూరల్, ప్రభాతవార్త:*



ఏచూరి సీతారాం మరణం సీపీఎం పార్టీకి, దేశ రాజకీయాలకు తీరని లోటని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. కామ్రేడ్ ఏచూరి సీతారాం సంస్మరణ సభ ఆదివారం మధిరలోని టీవీఎం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చైతన్యం, అభ్యుదయం, ఆచరణ అంతిమ విజయం మార్క్సిజం ఇదే సీతారాం ఏచూరి మనకిచ్చిన సందేశం అని కొనియాడారు. దేశం కోసం జీవితంతోపాటు దేహాన్ని ఇచ్చేసిన దిశాలి అని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలిగిస్తూ సమయం వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ విధానాలను కూడా విభేధించి ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీకి సైతం భయపడని వ్యక్తి ఏచూరి అని అన్నారు. పేదలు, ప్రజాస్వామిక వాదులకు ప్రభుత్వ విధానాలు ఉపయోగపడాలని నిరంతరం పాటుపడిన వ్యక్తి అని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నుంచి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా దశాబ్దాలపాటు ఆయన ప్రజల కోసమే పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఎంఆర్పీఎస్ నాయకుడు సునీల్, సీపీఎం నాయకులు మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ, రాంనర్సయ్య, దిరిశాల జగన్మోహన్‌రావు, విల్సన్, మధు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట

*బోనకల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు అన్నారు. బోనకల్‌లో సిపిఎం గ్రామశాఖ మహాసభ భూక్యా జూలు అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం ఎగర వేశారు. ఈ మహాసభల సందర్భంగా సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి, పలువురు అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలల వేసి నివాల్లర్పించారు. ఈ మహాసభలో చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావులు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిందని కాని అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. రైతుల రుణమాఫీపై కేసిఆర్ అనుసరిస్తున్న మోసపు విధానాలనే కాంగ్రెస్ కూడా అనుసరిస్తుందన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా ఉప్పర శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతు, సిపిఎం మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కిలారు సురేష్, బూర్గుల అప్పాచారి, తెల్లాకుల శ్రీనివాసరావు,కందికొండ శ్రీనివాసరావు, కూచిపూడి మురళీకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, నాయకులు దారగాని కృష్ణమూరినత, చన్న లక్ష్యాద్రి పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# నేరేడుచర్ల మండల ఓటరు జాబితాపై 219 అభ్యంతరాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా నేరేడుచర్ల మండలంలోని 19 గ్రామపంచాయితీల్లో 168 వార్డులకు సంబంధించిన గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, మండల పరిషత్ కార్యాలయంలో ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాపై 219 అభ్యంతరాలు వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమసుందర్‌రెడ్డి తె లిపారు. అత్యధికంగా మండలంలోని పెంచికల్‌దిన్నలో 82, దిరి ్వంచర్లలో 76, మేడారం 19, జానల్‌దిన్న 16, పులగంబండతండా 7, యల్లారం 4 అభ్యంతరాలు రాగా లాల్ లక్ష్మిపురం, దాచారం, చిల్లేపల్లి, ఫత్తేపురం గ్రామాల్లో ఒక్కొక్కటి వచ్చినట్లు, మిగిలిన గ్రామాల్లో ఓటరు జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు రాలేదన్నారు. వచ్చిన అభ్యంతరాలను ఈనెల 26లోపు విచారణ పూర్తిచేసి పరిష్కరించి 28న ఓటరు తుది జాబితాను విడుదల చేయడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, సూర్యనమస్కారాలు, అభిషేకములు, హారతు లు దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధ నశర ్మ, శివధనుంజయశర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచారు ్యలు, జ్యోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ప్రగతి విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని ప్రగతి విద్యాలయంలో ఆదివారం 2005-2006 సంవత ్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అప్పటి విద్యార్థులు పాఠశాలతో తమకు ఉన్న అనుబంధం, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితుల, ఉపాధ్యాయుల తీపి అనుబంధాన్ని పాలుపంచుకుంటూ ఉత్సాహంగా, ఉల్లాసంగా సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్‌రెడ్డి, కొప్పుల రంగారెడ్డి, పుల్లారెడ్డి, లింగారెడ్డి, రామిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొనా ్నరు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సంక్షేమ బోర్డు కోసం కేంద్రంపై రవాణారంగ కార్మికులు పోరాడాలి
- రవాణా రంగ కార్మికులపై భారాలు మోపుతున్న మోదీ సర్కార్పై ఉద్యమించాలి
- హక్కులు సాధించేది ఎర్రజెండానే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- ఎరుపెక్కిన కొత్తగూడెం పట్టణం






కొత్తగూడెం, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):
ఆర్టీసీ సంస్థకు ధీటుగా మారుమూల పల్లెలకు సైతం ప్రజలకు ప్రయాణ సేవలందిస్తున్న ఆటో, క్యాబ్ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, ఆ బాధ్యతను విస్మరించి పన్నులు, ఫైన్లు పేరుతో కార్మికులను దోచుకునే పనిలో పాలకులు ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ఆటో, క్యాబ్ అండ్ ప్రైవేట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర తృతీయ మహాసభలు కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్లో ఆదివారం ప్రారంభమయ్యాయి. మహాసభలు ప్రారంభం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి కొతనతగూడెం క్లబ్ వరకు కార్మికులు తమ ఆటోలు, ప్రైవేట్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు ప్రదర్శించిన ఎర్రజెండాలతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. క్లబ్ ఆవరణలో ఏఐటీయూసీ జాతీయ నాయకులు వీఎస్ బోస్ జెండాను ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రవాణా రంగ కార్మికులను దోచుకోవడమే పనిగా పెట్టుకుందని, రోడ్డు, సేఫ్టీ చ,ట్టాలు, అపరాధ రుసుములు, పన్నుల పేరుతో కార్మికుల జేబులు కొల్లగొడుతూ ఖజానా నింపుకుంటోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి కార్మికులపై భారం మోపుతున్నారని, అన్ని వసతులపై జీఎస్టీ విధిస్తున్న కేంద్రం పెట్రోల్, డీజిల్పై ఎందుకు జీఎస్టీ విధించడం లేదని ప్రశ్నించారు. ఈ విధానం ఇంధన కంపెనీలకు మేలు చేసేందుకేనని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు తరహాలో దేశ వ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న రవాణారంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందని అన్నారు. కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాబీర్పాషా, వీఎస్ బోస్, బాలరాజు, వెంకటేష్, నరాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

మధిరరూరల్, సెప్టెంబరు 22, (ప్రభాతవార్త):
మధిరలోని పలు కాలనీల్లో వరదలకు నిరాశ్రయులైన బాధితులకు ఆదివారం మధిర సేవసమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సేవసమితి అధ్యక్షుడు వల్లపోతుల ప్రసాదరావు పలువురి దాతల సహకారంతో సమకూర్చిన నిత్యావసర సరుకులను వరద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆళ్ల కృష్ణ, కోరంపల్లి చంటి, బూరెల రూప, దాచేపల్లి రాము, మాటూరి మురళీకృష్ణ, ముప్పా రామకృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## లోతువాగు జనావాసాల్లో పదడుగుల కొండచిలువ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):



అర్ధరాత్రి సమయంలో జనావాసాల్లోకి వచ్చిన కొండచిలువను చూసిన ప్రజలు భయాందోళన చెందారు. వెంటనే ప్రాణధార స్నేక్ రెస్క్యూటీమ్కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆ కొండచిలువను పట్టుకొని అడవిలోకి వదిలేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక లోతువాగు జనావాసాల్లో శనివారం అర్ధరాత్రి పది అడుగుల కొండచిలువ వచ్చింది. దీంతో వెంటనే సంతోష్కు సమాచారం ఇవ్వడం వెంటనే తాను స్పందించి ప్రజలకు ధైర్యం చెప్పి తన వద్ద శిక్షణ పొందుతున్న సభ్యుడు సంగయ్యను పంపించారు. అతను వచ్చి చాకచక్యంగా కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

## గొత్తికోయలకు నిత్యావసరాలు అందజేత



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):
ఎస్అండ్పీ గ్లోబ్ సాఫ్ట్వేర్ కంపెనీ రాకేష్ టీం ఆధ్వర్యంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ కాలనీ మాజీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండలరావు ఎన్జీవోతో కలిసి ఆదివారం మారుమూల గిరిజన గొత్తికోయ ప్రజలకు నిత్యావసరాలు అందజేశారు. మానవ సేవే మాధవ సేవ అని ఎక్కడో మారుమూల ఉన్న గ్రామాలకు రోడ్డు కూడా సరిగా లేని అటవీ ప్రాంతానికి రావాలంటే ఎంతో ధైర్యం చేసుకొని రావాలని, చాలా మంది సిటీకి దగ్గరలో ఉండే గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తారని, కానీ ఎలాంటి ఆదరణకు నోచుకోని ఇలాంటి గొత్తికోయలకు సాయం చేయాలని యువకులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. తన కుమారుడు కొల్లు సంపత్కుమార్తో పాటు అతని స్నేహితులు రాకేష్, నాగేందర్, సతీష్, రోబిన్ సింగ్, హరికృష్ణలు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం పూసుకుంట, చాతవాగు, కటుకూరు మూడు గ్రామాలకు చెందిన 240 కుటుంబాలకు అన్ని రకాల నిత్యావసరాలు అందించారు. అదే విధంగా సోలార్ లైట్లు, దోమతెరలను పంపిణీ చేశారు.

## నేడు ప్రజావాణి రద్దు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన పర్యటన సందర్భంగా అధికారులందరూ మంత్రి పర్యటనలో ఉంటారని అందుకే సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కాబట్టి అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్కు రావొద్దని పేర్కొన్నారు.

## ఎస్ఐ రాజశేఖర్కు అభినందనలు తెలిపిన పాలకుర్తి

ములకలపల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):
ములకలపల్లి మండల ఎస్ఐ కిన్నెర రాజశేఖర్కు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి తన అభినందనలు తెలిపారు. మండలంలోని సీతారాంపురం పంచాయతీలో జరిగిన చిన్న పిల్లలతో వెళ్తున్న ఆటోను కారు ఢీ కొన్న ప్రమాదంలో గాయపడిన వారికి తనవంతుగా ఎస్ఐ రాజశేఖర్ రూ.5వేలు ఒక్కో కుటుంబానికి సహాయం చేయడం అభినందనీయ మని అన్నారు. అదే విధంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నందుకు గాను ఎస్ఐకు పాలకుర్తి రవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలతో ఆరోగ్యవంతమైన యువతరంః కలెక్టర్ జితేశ్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్22 - (ప్రభాతవార్త):
క్రీడలతో ఆరోగ్యవంతమైన యువతరం రూపుదిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచ శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను కలెక్టర్ తిలకించి క్రీడాకారులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు నేటితరం విద్యార్థులు సెల్ఫోన్లు, యూట్యూబ్లలో నిమగ్నమై భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని, చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యతను ఇస్తే దేహదారుఢ్యం, మనోవికాసం లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నారులు, యువతను క్రీడామైదానాల వైపునకు తీసుకువెళ్లాలన్నారు. ఆటలు మనోవికారాలను తొలగించి వికాసాన్ని అందిస్తాయన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామరెడ్డి, డీసీఎంఎస్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):




మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి కాక జిల్లా నలుమూలల నుంచి ఇతర జిల్లాల నుంచి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమరినపంచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో రజినికుమారి,సిబ్బంది పర్యవేక్షించారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ



చండ్రుగొండ, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):
ఏఐటీయూసీ రాష్ట్రస్థాయి మహాసభలు సందర్భంగా చండ్రుగొండ ఆటో యూనియన్ డ్రైవర్స్ ఓనర్స్ భారీగా ఆటో ర్యాలీతో కొత్తగూడెం వరకు వెళ్లారు. చండ్రుగొండ నుంచి కొత్తగూడెం అడ్డా వీఎం బంజర్ అడ్డా, జూలూరుపాడు అడ్డా వరకు డ్రైవర్లు, ఓనర్లు రావడం జరిగింది. ఈ మీటింగ్కు కొత్తగూడెం అడ్డా నుంచి మహ్మద్ షారీఫ్ ఏఐటీయూసీ మీటింగ్కి బాధ్యత వహిస్తూ కొత్తగూడెం అడ్డా నుంచి యాకూబ్, లక్ష్మీనారాయణ, చోటు, నాగరాజు, కృష్ణ, జలీల్, జూలూరుపాడు అడ్డా నుంచి అన్వర్, వెంకటేశ్వర్లు, ఆసిఫ్, రాంబాబు, వీఎంబంజర్ అడానడ నుంచి చిన్న వెంకటేశ్వర్లు, సాంబ, మౌలాలి, నాగుల్ మీరా, ఎండీ రియాజ్ పాషా పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో అన్నదానం

రుద్రంపూర్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త):



మండలంలోని రుద్రంపూర్ గోపి ఏరియా శ్రీ సిద్ది విఘ్నేశ్వర స్వామి వారి అన్నదాన కార్యక్రమాన్ని గుమ్మడి శ్రీనివాస్ ఆహ్వానాన్ని మన్నించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈకార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపి ఏరియా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వేగంగా సాగుతున్న లింగగిరి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు

-ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక చొరవ

-రోడ్డు విస్తరణతో ప్రయాణికుల సంతోషం

ప్రభాతవార్త-చెన్నారావుపేట

ఇటీవల వరకు గుంతలమయంతో అధ్వానంగా ఉన్న లింగగిరి రోడ్డుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మండలంలోని జల్లి బస్టాండు నుండి శంకరంతండా, లింగగిరి క్రాస్‌రోడ్డు వరకు ఐదు కిలో మీటర్ల రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు ప్రభుత్వం రోడ్డు భవన నిర్మాణ శాఖ ద్వారా రూ.7 కోట్లు మంజూరి చేసింది. అట్టి పనులు గత కొద్ది రోజుల నుండి చురుకుగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే జంగల్ కటింగ్ పూర్తయి కంకర పోసి, చదును చేసే పనులు కొనసాగుతున్నాయి. రోజు మాదిరిగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారు. లింగగిరి



గ్రామంలో పూర్తిగా సీసీ రోడ్డు నిర్మించి మిగతా బీటీ రోడ్డును వేయనున్నారు. మరికొద్ది రోజుల్లోనే బీటీ రోడ్డు పనులు చేపట్టి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు.

-ఈమార్గంలో ప్రయాణికుల సంతోషం...: కాగా గత కొంత కాలంగా ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు పడ్డ ఈ మార్గంలోని ప్రజలు డబుల్ రోడ్డు పనులు కొనసాగుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలోనే జల్లి, శంకరంతండా, బాపూనగర్, కందిగడ్డ, తోపనగడ్డ, లింగగిరి తదితర గ్రామాల వాసులు వచ్చి వెళుతుంటారు. అంతేగా గతంలో ఆర్టీసీ బస్సు సైతం నర్సంపేట నుండి లింగగిరి మీదుగా నెక్కొండకు వెళ్లి వచ్చేది. ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా అవుతుండటంతో ఆ ప్రాంతాల్లోని ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి మూలంగానే రోడ్డు మంజూరి అయిందని ఇందుకు తాము ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాగా ప్రస్తుతం ఈ మార్గంలో ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని తిరిగి పునరుద్దరించాలని పలువురు కోరుతున్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే దొంతి పర్యటన

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేడు చెన్నారావుపేట మండలంలో పర్యటించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. ముందుగా ఉదయం 10.30 గంటలకు మండలంలోని కోనాపురం గ్రామంలో పల్లె దవఖాన అనంతరం అమీనాబాద్ గ్రామంలో మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, పాపయ్యపేటలో పల్లెదవఖాన భవనాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. చివరగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

## నర్సంపేట బిడ్డకు ప్రధానిని కలిసే అరుదైన అవకాశం

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపారవేత్త పిన్నా రామనాదం రెండవ కుమారుడు పిన్నా భాస్కర్ అమెరికాలో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా సుస్వాగతం (మీట్అండ్‌గ్రీట్) పలికే సభ్యులలో మన తెలంగాణ నర్సంపేట బిడ్డ పిన్న భాస్కర్‌కి ప్రధాని రెండవ సారి కలిసే అవకాశం రావడం ఒక అదృష్టమని జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్ అన్నారు.

## వార్త కథనంతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

-గ్రామపంచాయతీ స్థలానికి హద్దులు ఏర్పాటు

-ప్రభాతవార్తను అభినందించిన గ్రామస్తులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు ప్రభాతవార్తకు వివరాలు తెలియజేయడంతో ఆదివారం భూకబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వార్త పత్రికలో ప్రచురితమైంది. దీంతో సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం వార్త కథనానికి స్పందించి వెంటనే లెంకాలపల్లి గ్రామానికి చేరుకొని జేసీబీ సహాయంతో మొక్కలను తొలగించి గ్రామస్తుల సహకారంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గ్రామపంచాయతీ భూమికి సిబ్బంది హద్దులు ఏర్పాటు చేశారు. వార్త కథనంతో స్పందించిన డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్‌తో పాటు స్థానిక ఎంపిడీవో నర్సింహమూర్తి, ఎంపివో రవిలు లెంకాలపల్లికి చెందిన పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీకి హద్దులు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వార్త కథనానికి సమస్య పరిష్కారం కావడాన్ని గమనించిన గ్రామస్తులు ప్రభాతవార్తను అభినందించారు.

## నర్సంపేట డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రావు

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ వెలమ పురుష పరపతి సంఘం అధ్యక్షుడిగా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన బచ్చు వెంకటేశ్వర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు నడిపల్లి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఆ సంఘం మూడవ వార్షికోత్సవం సందర్భంగా గత సంవత్సర ప్రగతి నివేదికను వివరించి చర్చించడం జరిగిందని అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా బచ్చు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపల్లి సంపత్‌రావు, ఉపాధ్యక్షులుగా అర్సనపల్లి విద్యాసాగర్‌రావు, కోశాధికారిగా తక్కళ్లపల్లి ప్రవీణ్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమారు వంద మంది పాల్గొన్నట్లు రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ వెలమ పురుష పరపతి సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడంతో పాటు ప్రతి సభ్యునికి అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని తన ఎంపికకు సహకరించిన ప్రతి సభ్యునికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 23న జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయండి

-తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం

రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని భవననిర్మాణ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం పోతరాజు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగుల రమేష్ మాట్లాడుతూ 1996 చట్టం ప్రకారం 2009 నుంచి తెలుగు రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్నారని నేడు సంక్షేమ పథకాలను కార్మికులకు అందించకుండా కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి చేతులు దులుపుకుందామని రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అధికారులు చూస్తున్నారని మండిపడ్డారు. గత 15 సంవత్సరాలుగా సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమ పథకాలు అందించి నేడు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఎందుకు అప్పచెప్పుతున్నారో కార్మికులకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నేడు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మిక సంక్షేమ భవన్ ముందు జరిగే మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి టెండర్ విధానాన్ని రద్దు చేసేదాకా ఆందోళన కొనసాగించాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుర్రి ఆంజనేయులు, మోటూరి జీవన్, రాడ్ బెండింగ్ యూనియన్ డివిజన్ నాయకులు రాజశేఖర్, బాలే రవి, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఎక్కడ పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో 1997-98 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన 110మంది విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులు సమ్మిరెడ్డి, సుజాత, శ్రీధర్, శ్యామ్, ప్రకాష్‌లను శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను ఒక్క సారి తిరిగి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నల్లబెల్లి సుధాకర్, నల్లగొండ దామోదర్, కొలిపాక భాస్కర్, కొండ్ల అశోక్, జాఫర్, నాంపెల్లి రాజేందర్, కామ వేణు, దూలం హరికృష్ణ, రమేష్, దండు రాజు, కొలిపాక నర్మద, తోటకూరి లావణ్య, సునిత, లలిత పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానం ఇవ్వాలి

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సముచిత స్థానం ఇవ్వాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ షామీర్పేటలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముదిరాజ్, అంబర్పేటలో శంకర్ ముదిరాజ్‌లను కలిసి పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించి ఆ పెద్దమతల్లి ఆశీస్సులు జాతి బిడ్డలపై ఉండాలని వేడుకున్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ముదిరాజ్ సంఘాలతో ఐక్య కార్యచరణ చేయాలని అన్నారు. స్థానిక సంస్థలకు ముందే బీసీ కులఘణన చేసేందుకు ఆయా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. మేమెంతో మాకు అంత అనే నినాదం కోసం ఐక్య ఉద్యమాలు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, నీరటి రాజు, పెండ్యాల కృష్ణ, దుండి అశోక్, తోట రమేష్, సురేష్, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకను విజయవంతం చేయాలి ఆ ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి కొడగాని రాజీరు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ అవిర్భావ వేడుకలు ఈ నెల 27న సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరుగుతాయన్నారు. ఇందుకోసం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరామ్ వస్తున్నారన్నారు. తెలంగాణ వాదులు ఉద్యమకారులు, మేధావులు, యువకులు, మేధావులు, అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత

## గ్రీన్ క్లబ్ సేవలు విస్తరిస్తాము

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

సమాజసేవలో గ్రీన్ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో లోని బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట 8వ వార్షికోత్సవం సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తేనే ముందు తరాలకు భవిష్యత్ బాగుంటుందని అన్నారు. పెరుగుతున్న కాలుష్యానికి విరుగుడు పచ్చదనాన్ని పెంచడమేనని పేర్కొన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. పుడమికి, పర్యావరణానికి ఎంతో హాని చేసే సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలని కోరారు. ప్రతి ఒక్కరు చేతి సంచులను త్వరగా ప్రకృతిలో కలిసిపోయే వస్తువులనే వినియోగించాలని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక దినాలలో మొక్కలను నాటి సంరక్షించాలని అన్నారు. వేడుకలలో డిస్పోసల్ ప్లేట్స్, గ్లాసులకు బదులు స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థి దశనుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పలువురు సభ్యులు భవిష్యత్తు కార్యాచరణపై సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్, పిఆర్‌ఓ గండూరి కృపాకర్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, వ్యాపారవేత్త ముప్పారపు నాగేశ్వరరావు, రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, చల్లా లక్ష్మీకాంత్ హీరో షోరూం అధినేత రాచర్ల కమలాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రవణ్, రిటైర్డ్ లెక్చరర్ పోతుగంటి లక్ష్మీనారాయణ, యోగా గురువు చాడపాపిరెడ్డి, భాస్కరాచారి, కక్కిరేణి చంద్రశేఖర్, పబ్బతి వేణుమాధవ్, కొత్త మల్లిఖార్జున్, గుండా ఉపేందర్, తికుళ్ళ సాయిరెడ్డి, నరేందుని విద్యాసాగర్‌రావు, కందిమల్ల రమేష్, దారం శ్రీనివాస్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్, కర్నాటి నాగేశ్వరరావు, బిక్కుమల్ల ఉపేందర్, బాలకృష్ణ, చలపతిరావు, శ్రీదేవి, పద్మ, హేమమాలిని, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.




## సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో పట్టణానికి చెందిన 20మందికి రూ.11,76,000 గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఆర్జీలు పెట్టుకున్న బాధితులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం పేద ప్రజలు మాత్రమే ఆర్జీలు పెట్టుకొనడం జరుగుతుంది. కాబట్టి వీలైనంతా త్వరగా వారికి నిధులను విడుదల చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీని త్వరితగతిన పూర్తి చేసి వీలైనంత త్వరలో ప్రారంభించి వైద్య సేవలు కొరకై అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్‌కె.లతీఫ్, ఆకుతోట వెంకటేశ్వర్లు, కర్నాటి మల్లేష్, బొడ్డుపల్లి శంకర్, కంచర్ల శ్రవణ్ గౌడ్, బల్గూరి సతీష్ గౌడ్, కొండాపురం అరుణ్, రామలింగయ్య, పగిల్ల రాము తదితరులు పాల్గొన్నారు.



## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 22 ప్రభాతవార్త*

నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన మొగిలి రామనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మరియు అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నిమ్మనుకోటి సత్యం, కారింగు రాములులను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.



## మళ్లీ తెగిన నల్లకుంట చెరువు కట్ట

**- నాణ్యత లేకుండా నిర్మాణంపై విమర్శలు**

**- పర్యవేక్షణ నియంత్రణ లేని ఇరిగేషన్ అధికారులు**

**- గోపాలపురం- బూరుగడ్డకు రాకపోకలకు ఇబ్బంది**

**- కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని రైతుల, స్థానికుల డిమాండ్**

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

గత నెల 24న భారీ వర్షాల వల్ల వరద ఉధృతి పెరగడంతో తెగిపోయిన బూరుగడ్డ నల్లచెరువు కట్ట మరోసారి గండి పడి తెగిపోయింది. దీంతో మళ్లీ ఎప్పటిలాగేచెరువు నీరు గోపాలపురం- బూరుగడ్డ గ్రామాల మధ్య ఉన్న రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. అంతేగాకుండా చెరువు నీళ్లు తిరిగి పొలాల్లోకి ప్రవహించడంతో రైతులు లబోదిబో అంటున్నారు. 20రోజుల క్రితం వర్షాల వల్ల నల్ల కట్ట చెరువు శివాలయం సమీపంలో గండి పడి ప్రధాన రహదారిపై భారీ స్థాయిలో వరద ఉధృతి ఉండటం వల్ల గోపాలపురం- బూరుగడ్డ రహదారి పూర్తిగా కొట్టుకొని పోయి 10 రోజులపాటు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే రైతుల పంటపొలాలు నీట మునిగి అనేక ఎకరాల్లో మట్టి, ఇసుక మేటలు వేసి నారుమళ్లు అన్ని దెబ్బతిన్నాయి. ఈ విషయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మమంత్రి సంఘటన స్థలాన్ని పరిశీలించిన తర్వాత యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని ఆదేశాలివ్వడంతో స్థానిక అధికారులు కాం ట్రాక్టర్ ద్వారా రహదారి మరమ్మతుతోపాటు చెరువు కట్టను పునరుద్ధరించడం జరిగింది. కాగా శనివారం సాయంత్రం కురిసిన తేలికపాటి వర్షానికే నాణ్యత లేని చెరువు కట్ట తెగి పరిస్థితి తిరిగియధావిధిగా మారి రాకపోకలు నిలిచిపోయాయి. అయితే చెరువు కట్టకు అధికారులే గండి పెట్టామని పేర్కొంటున్నా సమస్య ప్రతిసారి ఇలా ఉండటం వల్ల గ్రామస్థులు, రైతులు అధికారులు, కాంట్రాక్టర్ల తీరుపట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందస్తు సమాచారం, చర య్యలు చేపట్టకుండా ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించడాన్ని రైతులు తప్పు పడుతున్నారు. ఇప్పటికే వర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందక ఇబ్బంది పడుతుంటే మరోసారి గండి ద్వారా వరద ఉధృతి వల్ల తిరిగి పంట పొలాలు, రహదారి ధ్వంసం అవుతుంటే అధికారులు ఎందుకు సరైన చర్యలు తీసుకోలేక పోవడంపట్ల విమర్శలు పెల్లుబికుతున్నాయి. ప్రజాధనం ప్రతిసారీ నీళ్లపాలవుతుంటే ఉన్నతాధికారులు సంబంధిత అధికారులపై, కాంట్రాక్టర్‌పై ఎందుకు చర్య తీసుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.



## తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది

*ఆలేరు ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని, రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆలేరులోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రోడ్లు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు రైతు ఖాతాలో 7650 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను కూడా మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ప్రధానంగా నల్లగొండ జిల్లాలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. జిల్లాలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రితో కలిసి వస్తానని తెలిపారు. ఇక్కడికి వచ్చిన రైతులకు నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాని, త్వరలో వ్యవసాయ మార్కెట్‌కు వ్యవసాయ గిడ్డంగులను మంజూరీ చేయిస్తానని తెలిపారు. తెలంగాణ వస్తే త్రాగునీరు, సాగునీరు, ఉద్యోగ అవకాశాలు వస్తాయని, భావించామని అందుకు అనుగుణంగా మా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చైర్మన్లు, వైస్ చైర్మన్‌లు డైరెక్టర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదవిని బాధ్యతగా చూసుకోవాలని, బాధ్యతగా భావించినప్పుడే ప్రజలకు సేవ చేయగలుగుతారని, మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతు శ్రేయస్సుకు పాటుపడాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్క ఊరిలో ఉన్న సమస్యల గురించి నాకు తెలుసునని, అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, గ్రామాలు బాగుంటాయని మంత్రి తెలిపారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటును ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని, దానిలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జహంగీర్ పాల్గొన్నారు.

## కలుషితమైన త్రాగునీటి వల్ల అనేక ఆరోగ్య సమస్యలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించిన ఎంపివో తిరునగరు గోపి మాట్లాడుతూ కలుషితమైన తాగునీటి వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అన్ని గ్రామాలలో మంచినీటి ట్యాంకులను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పురవీధుల్లో మంచినీటి సరఫరా పైపు లైన్లు లీకేజీ లేకుండా చూడాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించి ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. నీటి సరఫరాలో పైపు లైన్ల లీకేజీ ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్య క్రమాల్లో భాగంగా వెంకట రామాపురంలో, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లా తండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండ గూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండ, రామాంజ నేయ తండా గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులన్నీ బ్లీచింగ్‌పౌడర్‌తో పరిశుభ్ర పరిచారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు.